వాయిస్ అఫ్ ప్రజలు
# వాయిస్ టుడే
TGTEL/25/A2649
www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com
జనగాత్రం - మననేత్రం
Follow
పేజీలు 10
శుక్రవారం, జనవరి 23, 2026
HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## చైనా నగరాలపై ప్లాస్టిక్ మేఘాలు!



బీజింగ్: చైనాలోని గ్వాంగౌ, జియాన్ నగరాల్లో మేఘాలుగా ఏర్పడే స్థాయిలో గాలిలో మైక్రోప్లాస్టిక్స్ ఉన్నాయి. చైనీస్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ పరిశోధకులు ఈ నగరాల్లో భూమి పైన గల వాతావరణంలో మైక్రోప్లాస్టిక్స్, నానోప్లాస్టిక్స్‌ను పరిశీలించారు. గాలిలోని దుమ్ము కణాలు, అవి కిందికి పడిపోయే రేటు అంతకుముందు అంచనాల కన్నా రెండు నుంచి ఆరు రెట్లు ఎక్కువగా ఉన్నట్లు గుర్తించి, అవాక్కయ్యారు. అంతకు ముందు అంచనాలను దృశ్య ఆధారిత విశ్లేషణ విధానాల్లో లెక్కగట్టారు. గడచిన రెండు దశాబ్దాల్లో కాలు ష్య కారకంగా ప్లాస్టిక్ ప్రపంచ సమస్యగా మారిందని పరిశోధకులు చెప్పా రు. భూమిపై ప్రతి వాతావరణ పరిస్థితిలోనూ ప్లాస్టిక్స్ విస్తృతంగా పంపిణీ అవగలగటమే దీనికి కారణమని తెలిపారు.

## రేవంత్ రెడ్డికి, సైబర్ నేరగాడికి పెద్ద తేడా లేదు: హరీశ్ రావు



- ప్రజల ఖాతాల నుంచి రేవంత్ డబ్బులు తీసుకుంటున్నారన్న హరీశ్
- హామీలపై మంత్రులను ప్రజలు నిలదీస్తున్న పరిస్థితి ఉందని వ్యాఖ్య
- డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారని మండిపాటు

మిగతా 2లో



## కొలువైన ట్రంప్ శాంతి మండలి

- 19 దేశాల అగ్రనేతల సమక్షంలో దావోస్‌లో అధికారికంగా ప్రకటించిన ట్రంప్
- కొత్త కూటమితో ఉక్రెయిన్ యుద్ధం త్వరలో ముగిసిపోనుందన్న ట్రంప్
- ఐరాసతోనూ కలిసి పనిచేస్తానన్న అమెరికా అధ్యక్షుడు
- సభ్యదేశంగా చేరిన పాకిస్తాన్
- గైర్హాజరైన భారత్

## ఆ కోటరీని నమ్మితే జగన్ ఎప్పటికీ అధికారంలోకి రాలేరు

- లిక్కర్ స్కాంలో ముగిసిన విజయసాయి రెడ్డి ఈడీ విచారణ
- అనంతరం మీడియాతో మాట్లాడిన విజయసాయి
- రాజకీయాల నుంచి తప్పుకోవడం లేదని స్పష్టం
- తనపై చేసిన వ్యాఖ్యలను జగన్ వెనక్కి తీసుకోవాలని డిమాండ్



## ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీకి వస్తా

- ప్రతిపక్ష నేత హోదా ఇస్తేనే అసెంబ్లీకి హాజరవుతానని స్పష్టం చేసిన జగన్
- భూముల సమగ్ర రీసర్వేలో చంద్రబాబుది 'క్రెడిట్ చోరీ' అని తీవ్ర ఆరోపణ
- కూటమి ప్రభుత్వంలో అవినీతి పెరిగిపోయిందని విమర్శలు
- ఏడాది తర్వాత పాదయాత్ర చేపట్టి ప్రజల్లోనే ఉంటానని ప్రకటన
- తన ఎమ్మెల్యేలు సభకు రాకపోవడంపై స్పీకర్ వ్యాఖ్యలకు జగన్ కౌంటర్

2లో

# పర్యాటకానికి ఏపీ అన్‌లాక్

### పర్యాటక ప్రాజెక్టుల కోసం ఏపీని అన్‌లాక్ చేశామన్న సీఎం చంద్రబాబు



- ఆతిథ్య రంగంలో పెట్టుబడులపై తమారా లీజర్ సంస్థతో చర్చలు
- విశాఖలో సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ ఏర్పాటుకు కాలిబో ఏఐ సంస్థకు పిలుపు
- పర్యాటక ప్రాజెక్టులకు పారిశ్రామిక హోదా కల్పిస్తున్నట్టు వెల్లడి
- గిరిజన ప్రాంతాల్లో ఎకో టూరిజం ఏర్పాటుకు తమారా సంస్థ ఆసక్తి

ఏపీలో పర్యాటక రంగంలో పెట్టుబడులకు విస్తృత అవకాశాలు ఉన్నాయని, ఇందుకోసం రాష్ట్రాన్ని పూర్తిగా అన్‌లాక్ చేశామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సులో భాగంగా ఆయన పలువురు పారిశ్రామికవేత్తలతో సమావేశమయ్యారు. రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో పర్యాటకం, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగాలపై ప్రధానంగా దృష్టి సారించారు. సదస్సులో భాగంగా తమారా లీజర్ సీఈఓ సృష్టి శిబులాల్‌తో సీఎం చంద్రబాబు భేటీ అయ్యారు. రాష్ట్రంలోని ఆతిథ్య రంగంలో పెట్టుబడి అవకాశాలను ఆమెకు వివరించారు. పర్యాటక ప్రాజెక్టులకు ఇప్పటికే పారిశ్రామిక హోదా కల్పించామని, పెట్టుబడిదారులకు అన్ని విధాలా ప్రోత్సాహం అందిస్తామని తెలిపారు. పోలవరం నుంచి భద్రాచలం వరకు గోదావరి తీరంలో, అలాగే కోనసీమ, గండికోట, అరకు, లంబసింగి వంటి ప్రాంతాల్లో టూరిజం ప్రాజెక్టులు అభివృద్ధి చేయడానికి అపార అవకాశాలు ఉన్నాయని సీఎం పేర్కొన్నారు. దీనిపై స్పందించిన తమారా ప్రతినిధులు, గిరిజన ప్రాంతాల్లో ఎకో టూరిజం పార్కులు, విశాఖ వంటి నగరాల్లో హోమ్ స్టే ప్రాజెక్టులు చేపట్టేందుకు ఆసక్తిగా ఉన్నామని తెలిపారు.

2లో



## లోయలో పడిన ఆర్మీ వాహనం

- 10 మంది సైనికుల మృతి
- మరో 11 మందికి తీవ్ర గాయాలు
- కశ్మీర్‌లోని దోడా జిల్లాలో దుర్ఘటన

2లో



## నైనీ కోల్ బ్లాక్ టెండర్ రద్దు

### సింగరేణిపై ఆరోపణల తుఫాన్

- వివాదాల మధ్య వెనక్కితగ్గిన సింగరేణి
- టెండర్ నిబంధనలపై అనుమానాల మేఘాలు
- రాజకీయ ఆరోపణలు-సీబీఐ విచారణ డిమాండ్
- కేంద్ర జోక్యం-అత్యవసర సమావేశం
- గనుల ఉత్పత్తిపై ప్రభావం-ఆలస్యం తప్పదా?

## కేటీఆర్‌కు నోటీసులు

- ఫోన్ ట్యాపింగ్ కేసులోజారీ చేసిన సిట్
- శుక్రవారం విచారణకుహాజరు కావాలని ఆదేశం..
- మరోసారి హరీశ్‌రావును విచారించాలని నిర్ణయం
- కవిత నుంచి వాంగ్మూలంనమోదుకూ సన్నాహాలు



2లో

# భారత్ ఫ్యూచర్ సిటీలో 100 మెగావాట్ల ఏఐ డేటా సెంటర్

## దావోస్ వేదికగా తెలంగాణకు భారీ పెట్టుబడులు

- యూపీసీ వోల్ట్‌తో ఎంఓయూ-తెలంగాణకు కీలక ముందడుగు
- భారత్ ఫ్యూచర్ సిటీలో 100 మెగావాట్ల డేటా సెంటర్ ఏర్పాటు.
- పునరుత్పాదక విద్యుత్‌తో నెట్ జీరో లక్ష్యం
- వేలాది ఉద్యోగావకాశాలు-యువతకు కొత్త అవకాశాలు
- దావోస్‌లో తెలంగాణకు పెరుగుతున్న పెట్టుబడుల ప్రవాహం

దావోస్ వేదికగా తెలంగాణ రాష్ట్రానికి విదేశీ పెట్టుబడుల సాధనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని 'తెలంగాణ రైజింగ్' బృందం కీలక పురోగతి సాధించింది. ప్రపంచ ఆర్థిక వేదిక వరల్డ్ ఎకనామిక్ ఫోరం సమావేశాల్లో భాగంగా నెదర్లాండ్స్‌కు చెందిన యూపీసీ రిన్యూవబుల్స్ గ్రూప్ అనుబంధ సంస్థ యూపీసీ వోల్ట్‌తో తెలంగాణ



వాయిస్ టుడే
జనగాత్రం - మనవేత్రం
శుక్రవారం, జనవరి 23, 2026

# పర్యాటకానికి ఏపీ అన్‌లాక్

(మొదటి పేజీ తరువాయి)

మరోవైపు కాలిబో ఏఐ అకాడెమీ వ్యవస్థాపకులు రాజ్ వట్టికూటితోనూ ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. ఇప్పటికే అమరావతిలోని ఓ ప్రైవేట్ విశ్వవిద్యాలయంలో తమ సంస్థ యువతకు ఏఐలో శిక్షణనిస్తోందని కాలిబో ప్రతినిధులు సీఎంకు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్రంలోని ఇతర విశ్వవిద్యాలయాలకు కూడా విస్తరించాలని చంద్రబాబు సూచించారు. విశాఖపట్నంలోని మధురవాడ ఐటీ సెజ్‌లో ఒక "సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్" కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కాలిబో ఏఐ సంస్థను ఆయన ఆహ్వానించారు. ఈ సమావేశంలో మంత్రి టీజీ భరత్ కూడా పాల్గొన్నారు. గత ఏడాది దావోస్ పర్యటన ద్వారా ఇప్పటికే రూ.2.50 లక్షల కోట్ల పెట్టుబడులు గ్రౌండ్ అయ్యాయని, తాజా పర్యటన కూడా మంచి ఫలితాలే ఇస్తుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రీన్ ఎనర్జీ, కృత్రిమ మేధ (ఏఐ), వ్యవసాయం, పర్యాటకం వంటి రంగాల్లో రాష్ట్రం సాధిస్తున్న విజయాలను.. వనరులను సమర్థంగా ప్రపంచ దేశాలకు వివరించగలిగామని, గతంతో పోల్చుకుంటే ప్రపంచ దిగ్గజ సంస్థలు భారత్ వైపు ఎక్కువ ఆసక్తి చూపుతున్నాయని చెప్పారు. యూరప్‌లోని తెలుగు ప్రజలతో మమేకం అవుతూ తెలుగు డయాస్పోరా కార్యక్రమంలో పాల్గొనడం తనకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని చంద్రబాబు పేర్కొన్నారు. నాలుగు రోజుల దావోస్ పర్యటన ముగించుకుని చంద్రబాబు స్వదేశానికి తిరుగుపయనమయ్యారు. భారతకాలమానం ప్రకారం గురువారం సాయంత్రం 6.30 గంటలకు అక్కడి నుంచి బయల్దేరారు. శుక్రవారం ఉదయం 8.25కి హైదరాబాద్ చేరుకోనున్నారు. అక్కడి నుంచి 10 గంటలకు అమరావతి చేరుకుని.. 11 గంటల నుంచి సచివాలయంలో అధికారిక కార్యక్రమాల్లో పాల్గొంటారు.

# నైనీ కోల్ బ్లాక్ టెండర్ రద్దు

ఒడిశాలోని నైనీ కోల్ బ్లాక్‌లో బొగ్గు తవ్వకాల కోసం సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ జారీ చేసిన టెండర్ నోటిఫికేషన్‌ను చివరి నిమిషంలో రద్దు చేయడం సాధారణ పరిపాలన నిర్ణయం కాదని, అది రాజకీయ ఒత్తిళ్లు, అవినీతి ఆరోపణలు, కేంద్ర జోక్యం కలగలిసిన పరిణామమని ఇప్పుడు స్పష్టమవుతోంది. "పరిపాలనాపరమైన కారణాలు" అనే ముసుగులో టెండర్‌ను రద్దు చేసినప్పటికీ, వాస్తవంగా టెండర్ నిబంధనల రూపకల్పనలో జరిగిన లోపాలు, పారదర్శకత లేకపోవడం, కొందరు ప్రైవేట్ సంస్థలకు అనుకూలంగా షరతులు రూపొందించారన్న ఆరోపణలే సింగరేణిని వెనక్కితగ్గేలా చేశాయని రాజకీయ, పరిపాలన వర్గాలు స్పష్టంగా చెబుతున్నాయి. గురువారం సాయంత్రం 5 గంటల నుంచి బిడ్ల స్వీకరణ ప్రారంభం కావాల్సి ఉండగా, ఎలాంటి ముందస్తు వివరణ లేకుండా టెండర్ ప్రక్రియను నిలిపివేయడం అనేక అనుమానాలకు బీజం వేసింది. ముఖ్యంగా 'సైట్ విజిట్ తప్పనిసరి' అనే నిబంధనను టెండర్‌లో చేర్చడం, తక్కువ సమయంలోనే ఆ షరతును అమలు చేయడం వలన చాలా సంస్థలు పోటీ నుంచి తప్పుకునే పరిస్థితి ఏర్పడిందన్న ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ నిబంధన వాస్తవానికి పోటీని తగ్గించి, కొద్దిమంది పెద్ద కంపెనీలకు మాత్రమే అవకాశం కల్పించేలా ఉందన్న విమర్శలు రావడంతో సింగరేణి విశ్వసనీయత తీవ్రంగా దెబ్బతింది.

# ఆ కోటరీని నమ్మితే జగన్ ఎప్పటికీ అధికారంలోకి రాలేరు

ఆంధ్రప్రదేశ్ లిక్కర్ స్కామ్ ఆరోపణల నేపథ్యంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) విచారణకు హాజరైన వైసీపీ సీనియర్ నేత, రాజ్యసభ సభ్యుడు విజయసాయి రెడ్డి, అనంతరం మీడియాతో మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు. తన రాజకీయ భవిష్యత్తుపై కీలక ప్రకటన చేయడంతో పాటు, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చుట్టూ ఉన్న కోటరీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. వారి వల్లే పార్టీకి ఈ దుస్థితి దాపురించిందని, ఆ కోటరీ మాటలు నమ్మితే జగన్ మళ్లీ అధికారంలోకి రావడం అసాధ్యమని తేల్చిచెప్పారు. గత ఏడాది రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించిన విజయసాయి రెడ్డి, ఆ నిర్ణయంపై యూ-టర్న్ తీసుకున్నారు. తాను రాజకీయాల నుంచి తప్పుకోవడం లేదని, జూన్ తర్వాత తన రాజకీయ భవిష్యత్ ప్రణాళికలను వెల్లడిస్తానని స్పష్టం చేశారు. లిక్కర్ స్కామ్ విచారణలో భాగంగా ఈడీ అధికారులు తనను ప్రశ్నించారని, అయితే అసలు ఏపీలో లిక్కర్ స్కామ్ జరిగిందని తాను భావించడం లేదని అధికారులకు చెప్పినట్లు వెల్లడించారు. మిథున్ రెడ్డి కోరిక మేరకు శ్రీధర్ రెడ్డి కంపెనీకి సిఫారసు చేసిన మాట వాస్తవమేనని, కానీ రూ.100 కోట్లు ఏర్పాటు చేయాలని జగన్ తనతో ఎన్నడూ చెప్పలేదని ఆయన కుండబద్దలు కొట్టారు.

# కొలువైన ట్రంప్ శాంతి మండలి

దావోస్/న్యూఢిల్లీ: మాటలతోనే పెనుకుంపట్లు రాజేసే అమెరికా అధ్యక్షుడు ట్రంప్ శాంతికాముకుడి అవతారమెత్తి ప్రపంచ యవనికపై కొత్త కూటమిని కొలువుతీర్చారు. ప్రపంచ ఆర్థిక వేదిక(డబ్ల్యూఈఎఫ్) వార్షిక సమావేశాలు జరుగుతున్న దావోస్ నగరంలో 19 దేశాల అగ్రనేతల సమక్షంలో బోర్డ్ ఆఫ్ పీస్(శాంతి మండలి)ని ట్రంప్ గురువారం అధికారికంగా ప్రకటించారు. అగ్రనేతల సమక్షంలో సంబంధిత పత్రంపై ట్రంప్ సంతకం చేసి కొత్త కూటమిని ఉనికిలోకి తీసుకొచ్చారు. ఐక్యరాజ్యసమితికి ప్రత్యామ్నాయంగా తన కనుసన్నల్లో పనిచేసేలా గాజా పునర్‌నిర్మాణ, అభివృద్ధి మాటున శాంతి మండలిని ఏర్పాటుచేస్తున్నారన్న తీవ్ర ఆరోపణలను ట్రంప్ ఈ సందర్భంగా తోసిపుచ్చారు. " శాంతి మండలిలో భాగస్వాములుగా ఉండేందుకు ప్రతి దేశం అమితాసక్తి కనబరుస్తోంది.

# లోయలో పడిన ఆర్మీ వాహనం

జమ్మూ/భదేర్వాహ్, జనవరి 22: జమ్మూ కశ్మీర్‌లోని దోడా జిల్లాలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. 21మంది జవాన్లు ప్రయాణిస్తున్న ఆర్మీ బుల్లెట్ ప్రూఫ్ వాహనం 'కాస్పెర్' అదుపు తప్పి 200 అడుగుల లోయలో పడిపోయింది. ఈ దుర్ఘటనలో 10 మంది ప్రాణాలు కోల్పోయారు. మిగతా 11 మంది తీవ్రంగా గాయపడ్డారు. జవాన్లు ఉగ్రవాద వ్యతిరేక ఆపరేషన్‌కు వెళుతుండగా భదేర్వాహ్-చంబా అంతర్రాష్ట్ర రహదారి వెంబడి ఉన్న 9వేల అడుగుల ఎత్తులోని ఖన్నీ టాప్ ప్రాంతంలో గురువారం మధ్యాహ్నం ఈ దుర్ఘటన సంభవించింది. విపరీతంగా మంచు కురుస్తుండడంతో రోడ్డు పైనుంచి జారిన వాహనంపై డ్రైవర్ నియంత్రణ కోల్పోవడంతో పక్కనున్న లోయలోకి పడిపోయింది. వెంటనే ఆర్మీ, పోలీసు బృందాలు ఘటనా స్థలానికి చేరుకుని జవాన్లను బయటకు తీసుకొచ్చారు. నలుగురు జవాన్లు అక్కడికక్కడే మరణించగా.. తీవ్రం గా గాయపడిన 17 మందిని భదేర్వాహ్ ఆస్పత్రికి తరలించారు. వారిలో ఆరుగురు చికిత్స పొందుతూ మరణించారు. 10మందిని హెలికాప్టర్‌లో ఉధంపూర్ కమాండ్ ఆస్పత్రికి తరలించారు.

# ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీకి వస్తా



ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలకు హాజరు కావడంపై వైసీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి జగన్ గురువారం కీలక ప్రకటన చేశారు. తనకు ప్రతిపక్ష నేత (హోదా) హోదా కల్పిస్తే తప్ప అసెంబ్లీలో అడుగుపెట్టే ప్రసక్తే లేదని ఆయన తేల్చిచెప్పారు. అధికార కూటమి ప్రభుత్వ అక్రమాలను, తప్పుడు పనులను సభలో ఎండగట్టాలంటే ప్రతిపక్ష హోదా తప్పనిసరి అని, అప్పుడే తనకు తగినంత సమయం లభిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జగన్ మాట్లాడుతూ.. అసెంబ్లీలో ఏకైక ప్రతిపక్షంగా ఉన్న వైసీపీకి ఆ హోదా ఇవ్వడానికి స్పీకర్‌కు ఉన్న అభ్యంతరం ఏంటని ప్రశ్నించారు. "అసెంబ్లీలో ఉన్నది ఒక్కటే ప్రతిపక్షం, అది వైసీపీ మాత్రమే. మిగతా పార్టీలన్నీ ప్రభుత్వంలో భాగస్వాములే. మరి మాకు ప్రతిపక్ష హోదా ఇవ్వకుండా స్పీకర్ ఎందుకు అడ్డుకుంటున్నారు? ఇది ప్రజాస్వామ్యమా అని మీరు స్పీకర్‌ను ప్రశ్నించాలి" అని జగన్ అన్నారు. అసెంబ్లీకి హాజరుకాని ఎమ్మెల్యేలకు "పని చేయకపోతే జీతం లేదు" (నో వర్క్, నో పే) విధానం అమలు చేయాలని స్పీకర్ అయ్యన్నపాత్రుడు నిన్న లక్నోలో జరిగిన సదస్సులో సూచించిన నేపథ్యంలో జగన్ ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. వైసీపీకి చెందిన 11 మంది ఎమ్మెల్యేలు 2024 నుంచి అసెంబ్లీ సమావేశాలను బహిష్కరిస్తున్న విషయం తెలిసిందే. భూముల సమగ్ర రీసర్వే విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు 'క్రెడిట్ చోరీ'కి పాల్పడుతున్నారని జగన్ తీవ్రంగా ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వం చేపట్టిన 'భూ రక్ష', 'భూ హక్కు' పథకాలను చంద్రబాబు హైజాక్ చేశారని, ఈ బృహత్కార్యంలో ఆయన పాత్ర ఏమాత్రం లేకపోయినా ఘనతను దక్కించుకునే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. తన పాదయాత్ర సందర్భంగా రైతులు భూ వివాదాలు, టైటిల్స్ సమస్యలపై తన వద్ద గోడు వెళ్లబోసుకున్నారని, అందుకే 2019 మేనిఫెస్టోలో ఈ అంశాన్ని చేర్చామని గుర్తుచేశారు. తమ హయాంలో రూ.6,000 కోట్లు ఖర్చు చేసి, దాదాపు 40,000 మంది సిబ్బందిని నియమించి అత్యాధునిక టెక్నాలజీతో సమగ్ర భూ సంస్కరణలు చేపట్టామని, ఈ కార్యక్రమానికి దేశవ్యాప్తంగా ప్రశంసలు లభించాయని తెలిపారు. కానీ చంద్రబాబు అధికారంలోకి వచ్చాక, రైతులకు గతంలో ఇచ్చిన పట్టాదారు పాసుపుస్తకాలను వెనక్కి తీసుకుని, వాటి రంగు మార్చి మళ్లీ ఇస్తూ మొత్తం ఘనత తనదేనని ప్రచారం చేసుకుంటున్నారని ఆరోపించారు. ఈ కొత్త పాస్‌బుక్‌లలో తప్పులు ఎక్కువగా ఉండటంతో రైతుల కష్టాలు మరింత పెరిగాయన్నారు. అంతేకాకుండా, ఈ పథకం అమలును ప్రశంసిస్తూ కేంద్రం ఇచ్చిన రూ.400 కోట్ల నిధులను కూడా టీడీపీ నాయకత్వం పక్కదారి పట్టించిందని ఆరోపించడం సంచలనం రేపింది.

# భారత్ ఫ్యూచర్ సిటీలో 100 మెగావాట్ల ఏఐ డేటా సెంటర్

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వం అవగాహన ఒప్పందం (ఎంఓయూ) కుదుర్చుకోవడం రాష్ట్ర డిజిటల్ అభివృద్ధిలో మైలురాయిగా నిలిచింది. ఈ ఒప్పందం ద్వారా తెలంగాణను దేశంలోనే ఏఐ డేటా సెంటర్ హబ్‌గా తీర్చిదిద్దాలన్న ప్రభుత్వ లక్ష్యానికి బలమైన పునాది పడింది. ఒప్పందం ప్రకారం భారత్ ఫ్యూచర్ సిటీలో 100 మెగావాట్ల సామర్థ్యంతో అత్యాధునిక ఏఐ అనుకూల డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయనున్నారు. ఈ ప్రాజెక్టుకు ఐదేళ్ల కాలంలో దాదాపు రూ.5,000 కోట్ల పెట్టుబడి పెట్టనున్నట్లు సంస్థ ప్రకటించింది. ఈ డేటా సెంటర్‌కు అవసరమైన విద్యుత్ సరఫరాను కూడా పూర్తిగా పునరుత్పాదక వనరుల ద్వారానే అందించేందుకు 100 మెగావాట్ల సామర్థ్యంతో ప్రత్యేక రిన్యూవబుల్ ఎనర్జీ ప్లాంట్‌ను ఏర్పాటు చేయనుండటం విశేషం. ఈ ఒప్పందానికి ముందు సీఎం రేవంత్ రెడ్డి యూపీసీ వోల్ట్ సీఈవో హాన్ డీ గ్రూట్, యూపీసీ రిన్యూవబుల్స్ ఏపీఏసీ సహ వ్యవస్థాపకుడు స్టీవెన్ జ్వాన్, యూపీసీ రిన్యూవబుల్స్ ఇండియా సీఈవో అలోక్ నిగమ్‌లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. తెలంగాణలో ఉన్న ఐటీ మౌలిక సదుపాయాలు, అనుకూల విధానాలు, భవిష్యత్తు నగరాల అభివృద్ధి ప్రణాళికలను సీఎం వివరించారు. నెదర్లాండ్స్‌కు చెందిన యూపీసీ రిన్యూవబుల్స్ గ్రూప్, వోల్ట్ డేటా సెంటర్స్ కలిసి యూపీసీ వోల్ట్ సంస్థగా ఏర్పడగా, ఆసియాపసిఫిక్ ప్రాంతంలో భారీ స్థాయిలో పెట్టుబడులు పెట్టే దిశగా ముందడుగు వేస్తోంది. అందులో భాగంగా భారత్‌లో తమ తొలి భారీ ఏఐ డేటా సెంటర్ ప్రాజెక్ట్‌కు తెలంగాణను ఎంపిక చేయడం రాష్ట్రానికి లభించిన విశ్వాసానికి నిదర్శనంగా భావిస్తున్నారు.దఈ ప్రాజెక్టు నిర్మాణ దశలోనే ప్రత్యక్షంగా, పరోక్షంగా మూడు వేల మందికి పైగా ఉద్యోగావకాశాలు లభించనున్నాయి. డేటా సెంటర్ పూర్తిగా కార్యకలాపాలు ప్రారంభించిన తర్వాత మరో 800 మంది వరకు నైపుణ్యం కలిగిన యువతకు ఉపాధి అవకాశాలు ఏర్పడనున్నాయి. ముఖ్యంగా ఏఐ, క్లౌడ్ కంప్యూటింగ్, సైబర్ సెక్యూరిటీ, డేటా అనలిటిక్స్ రంగాల్లో తెలంగాణ యువతకు కొత్త అవకాశాలు విస్తృతంగా అందుబాటులోకి రానున్నాయి. దీంతో హైదరాబాద్‌తో పాటు ఫ్యూచర్ సిటీ పరిసర ప్రాంతాలు హైటెక్ ఉపాధి కేంద్రాలుగా రూపాంతరం చెందనున్నాయని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, 2047 నాటికి తెలంగాణను మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఆ లక్ష్య సాధనలో డిజిటల్ ప్రగతి, ఆధునిక ఐటీ మౌలిక వసతులు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. అభివృద్ధిపర్యావరణ పరిరక్షణ రెండూ సమాంతరంగా సాగాల్సిన అవసరం ఉందని, నెట్ జీరో సిటీ భావనతోనే తెలంగాణ భవిష్యత్తు అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందని తెలిపారు. పునరుత్పాదక విద్యుత్ వినియోగంతో డేటా సెంటర్ ఏర్పాటవ్వడం ఈ విజన్‌కు అనుగుణంగానే ఉందని ఆయన వ్యాఖ్యానించారు. ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ, ఏఐ డేటా సెంటర్ల ఏర్పాటుకు అవసరమైన విధానపరమైన ప్రోత్సాహకాలు, మౌలిక సదుపాయాలు రాష్ట్ర ప్రభుత్వం సమకూరుస్తుందని తెలిపారు. తెలంగాణలో పెట్టుబడిదారులకు అనుకూలమైన వాతావరణం ఉందని, వేగవంతమైన అనుమతులు, స్థిరమైన పాలసీలే పెట్టుబడుల ఆకర్షణకు కారణమని అన్నారు. నెట్ జీరో సిటీ అభివృద్ధి తెలంగాణ విజన్‌లో భాగమని, ఫ్యూచర్ సిటీ ప్రాజెక్ట్ ద్వారా పర్యావరణహిత అభివృద్ధిని సాధిస్తామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి కూడా పాల్గొన్నారు. దావోస్ పర్యటనలో సీఎం రేవంత్ రెడ్డి బృందం ఇప్పటివరకు తెలంగాణకు 20 వేల కోట్ల రూపాయలకు పైగా పెట్టుబడుల ఒప్పందాలు కుదుర్చుకోవడం మరో ముఖ్యమైన అంశం.

# రేవంత్ రెడ్డికి, సైబర్ నేరగాడికి పెద్ద తేడా లేదు: హరీశ్ రావు

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు సిట్ నోటీసులు జారీ కావడంపై మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రంగా స్పందించారు. సీఎం రేవంత్‌రెడ్డిపై ఆయన ఘాటు వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి ప్రవర్తనకు, ఒక సైబర్ నేరగాడి ప్రవర్తనకు పెద్ద తేడా లేదంటూ తీవ్ర విమర్శలు గుప్పించారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో ప్రజల కోసం ఖజానా నుంచి డబ్బులు ఖర్చు చేశామని, కానీ రేవంత్‌రెడ్డి మాత్రం ప్రజల ఖాతాల నుంచే డబ్బులు తీసుకుంటానంటున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలపై ప్రజలు మంత్రులను నిలదీస్తున్న పరిస్థితి ఉందన్నారు. ఆ ప్రశ్నలకు సమాధానం చెప్పలేక, దృష్టి మళ్లించేందుకు సిట్ నోటీసులు పంపుతున్నారని విమర్శించారు. తాను, కేటీఆర్... ప్రభుత్వ వైఫల్యాలను గట్టిగా ప్రశ్నిస్తున్నందు వల్లే ఈ చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. ఎన్ని నోటీసులు ఇచ్చినా భయపడబోమని, హామీల అమలుపై ప్రశ్నించడం ఆపేది లేదని స్పష్టం చేశారు. డైవర్షన్ రాజకీయాలు చేస్తూ నీ బావమరిది కుంభకోణం బయటకు రాకుండా చూడాలనే ప్రయత్నమా? అని సీఎం రేవంత్‌రెడ్డిని ప్రశ్నించారు. కాంగ్రెస్ మంత్రులు వాటాల కోసం కొట్టుకుంటున్నారని, ఆ పార్టీ పని అయిపోయిందని హరీశ్ వ్యాఖ్యానించారు. ప్రజల ముందుకు రావడానికి కాంగ్రెస్ నేతలు జంకుతున్నారని చెప్పారు. "ఎన్ని నోటీసులు ఇచ్చినా భయపడబోం. 6 గ్యారంటీలు, 420 హామీలు అమలు చేసే వరకూ మీ వెంటపడుతూనే ఉంటాం" అని అన్నారు.

# కేటీఆర్‌కు నోటీసులు



హైదరాబాద్: రాష్ట్ర స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరో (ఎస్ఐబీ) కేంద్రంగా చోటు చేసుకున్న ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తు చేస్తున్న ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే మాజీ మంత్రి హరీశ్‌రావుకు నోటీసులు జారీ చేసి విచారించగా.. తాజాగా మరో మాజీ మంత్రి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు గురువారం నోటీసులు ఇచ్చింది. శుక్రవారం ఉదయం 11 గంటలకు జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్‌లోని సిట్ కార్యాలయంలో విచారణకు హాజరు కావాల్సిందిగా స్పష్టం చేసింది. నందినగర్‌లోని కేటీఆర్ ఇంటికి వెళ్లిన పోలీసులు సీఆర్పీసీలోని సెక్షన్ 160 ప్రకారం నోటీసులు అందజేశారు. ఇలావుండగా ఈ కేసులో హరీశ్‌రావును మరోసారి విచారించాలని, మాజీ ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకూ నోటీసులు ఇచ్చి వాంగ్మూలం నమోదు చేయాలని సిట్ నిర్ణయించింది.

**కుల ప్రాతిపదికన నియామకాలు?**

బీఆర్ఎస్ నాయకులు కుల సమీకరణల్లో భాగంగానే డీఐజీ హోదాలో ఉన్న టి.ప్రభాకర్‌రావును 2016లో ఎస్ఐబీ చీఫ్‌గా నియమించారని సిట్ ఆరోపిస్తోంది. 2017లో పి.రాధాకిషన్‌రావును బీఆర్ఎస్ పార్టీ పెద్దలే హైదరాబాద్ టాస్క్‌ఫోర్స్ డీసీపీగా ఎంపిక చేశారని పేర్కొంటోంది. ఈయన 2020 ఆగస్టులో పదవీ విరమణ చేసినప్పటికీ కుల ప్రాతిపదికన ఆయనకు బీఆర్ఎస్ ప్రభుత్వం రెండుసార్లు ఓఎస్డీగా అవకాశం ఇచ్చిందని సిట్ ఆరోపిస్తోంది.

**అనుకూలంగా పనిచేసేందుకే..!**

ప్రభాకర్‌రావు ఆదేశాల మేరకు హైదరాబాద్ నగరంపై పట్టు కొనసాగడానికే బీఆర్ఎస్ నేతలు ఇలా చేశారని చెబుతోంది. ప్రభాకర్‌రావు, రాధాకిషన్‌రావు, ప్రణీత్‌రావు, భుజంగరావు తరచుగా కలుస్తూ బీఆర్ఎస్ పార్టీని బలోపేతం చేయడంతో పాటు రాష్ట్రంలో ఆ పార్టీ అధికారంలో కొనసాగడం కోసం తీసుకోవాల్సిన చర్యలపై చర్చించే వారని సిట్ తన దర్యాప్తులో గుర్తించింది. ప్రభాకర్‌రావు తన నమ్మినబంటు ప్రణీత్‌రావును స్పెషల్ ఆపరేషన్స్ టీమ్ (ఎస్ఓటీ) నిర్వహణ కోసమే ఎస్ఐబీలోకి తీసుకువచ్చారని ప్రత్యేక దర్యాప్తు బృందం పేర్కొంటోంది. బీఆర్ఎస్ పార్టీకి అనుకూలంగా పని చేయడం, ప్రతిపక్షాలను ఇబ్బంది పెట్టడానికి ఆ నేతలతో పాటు వారి అనుచరులనూ టార్గెట్ చేయడం, అక్రమ నిఘాతో సున్నిత సమాచారం సేకరించి అవకాశం ఉన్న ప్రతి ఒక్కరూ బీఆర్ఎస్‌లో చేరేలా చేయడం వంటి లక్ష్యాలతోనే ప్రభాకర్‌రావు ఎస్ఐబీలోఎస్ఓటీ ఏర్పాటు చేశారని ఆరోపిస్తోంది.

**బీఆర్ఎస్ నాయకులపైనా కన్ను!**

బీఆర్ఎస్ పార్టీ పెద్దల ఆదేశాల మేరకు ఆ పార్టీ నాయకులు కొందరి పైనా ప్రభాకర్‌రావు, ఆయన బృందం కన్నేశారని చెబుతోంది. కాగా వీరు ప్రధానంగా ప్రతిపక్షాలకు చెందిన నగదు రవాణా పైనే దృష్టి పెట్టి భారీ మొత్తంలో పట్టుకున్నారు. ఈ పరిణామాలతో పాటు దర్యాప్తులో వెలుగులోకి వచ్చిన అంశాలు, నిందితుల వాంగ్మూలాలు, సాక్షులు ఇచ్చిన స్టేట్‌మెంట్లు ఆధారంగా అక్రమ ఫోన్ ట్యాపింగ్ వెనుక పెద్దలు ఉన్నారని సిట్ అనుమానిస్తున్నట్టు తెలుస్తోంది. ఈ క్రమంలో సందేహాలను నివృత్తి చేసుకోవడంతో పాటు కొంత కీలక సమాచారం సేకరించడానికి కేటీఆర్‌ను ప్రశ్నించాలని సిట్ నిర్ణయించినట్లు సమాచారం.

**హరీశ్‌ను ఇంకా ప్రశ్నించాలి..**

హరీశ్‌రావును మంగళవారం పూర్తిస్థాయిలో ప్రశ్నించలేదని, మరికొన్ని అంశాలు మిగిలిపోయాయని సిట్ అధికారులు చెప్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఆయనకు మరోసారి నోటీసులు జారీ చేయాలని భావిస్తున్నారు. కాగా కల్వకుంట్ల కవిత ఇప్పటికే అనేకసార్లు మీడియా ముందుకు వచ్చి తన ఫోన్ ట్యాప్ అయిందని, తన కుటుంబీకుల్నీ ప్రభాకర్‌రావు విడిచిపెట్టలేదని వ్యాఖ్యానించిన నేపథ్యంలో ఆమెకూ నోటీసులు ఇవ్వాలని నిర్ణయించారు. ప్రభాకర్‌రావు ముందస్తు బెయిల్ పిటిషన్‌ను సుప్రీంకోర్టు మార్చి 10న విచారించనుండటంతో సిట్ దూకుడు పెంచింది.

# ఫతేనగర్ అమృత్‌నగర్ తండావాసులకు 40 ఏళ్ల కల నెరవేరబోతోంది

## కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేష్



కూకట్ పల్లి, జనవరి 22(వాయిస్ టుడే) : కూకట్ పల్లి నియోజకవర్గం మూసా పేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలోని అమృత్?నగర్ తండాలో నివసిస్తున్న ఎస్సీ, ఎస్టీ కుటుంబాల 40 ఏళ్ల స్వప్నం సాకారం కాబోతోంది. ఇక్కడ నివసిస్తున్న తండావాసులకు పట్టాలు మంజూరు చేసి, కైతలాపూర్ సమీపంలో ఉన్న డబుల్ బెడ్?రూమ్ ఇళ్లను కేటాయించనున్నట్లు కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ నుంచి బుధవారం కైతలాపూర్ తండావాసుల్లో ఆనందం వెల్లివిరిసింది. ప్రజాసమస్యల పరిష్కారంలో భాగంగా గత నవంబర్?లో కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేష్ అమృత్?నగర్ తండాను సందర్శించారు. ఈ సందర్భంగా తండావాసులు తాము గత 40 ఏళ్లుగా కనీస సౌకర్యాలు లేకుండా జీవిస్తున్నామని, రోడ్లు, తాగునీరు వంటి మౌలిక వసతులు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన బండి రమేష్ ఈ సమస్యను రెవెన్యూ మంత్రి శ్రీనివాసరెడ్డి మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యక్తిగత సలహాదారు వేం నరేంద్ర రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. వారు ఉన్నతాధికారులతో చర్చించి తక్షణమే సమస్య పరిష్కారానికి ఆదేశాలు జారీ చేశారు. దీంతో అధికారులు తండావాసులకు డబుల్ బెడ్?రూమ్ ఇళ్ల కేటాయింపును ప్రకటించారు. ఇళ్లలో అవసరమైన చిన్నపాటి మరమ్మతులు పూర్తి చేసిన అనంతరం తండావాసులను అక్కడికి తరలించి, అవసరమైన ధ్రువపత్రాలు అందజేయనున్నట్లు అధికారులు తెలిపారు. గత ప్రభుత్వంలో ఎన్నోసార్లు స్థానిక ఎమ్మెల్యేలు, అధికారులను ఆశ్రయించినా ఫలితం లేదని, అయితే తండాను సందర్శించిన కేవలం రెండు నెలల్లోనే బండి రమేష్ ప్రభుత్వాన్ని ఒప్పించి తమకు ఇళ్లు కేటాయింపజేయడం ఎంతో ఆనందంగా ఉందని తండావాసులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎక్స్ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, ఏ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, బీ బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, ఫతేనగర్ డివిజన్ ప్రెసిడెంట్ కుక్కల రమేష్, సీనియర్ నాయకులు హమీద్, శివ చౌదరి, అయాజ్ తదితరులు పాల్గొన్నారు.



## ధర్మ రక్షణ సభకు సంపూర్ణ మద్దతు.!

### ఉప్పల్ హిందూ న్యాయవాదుల జేఏసీ – నరేష్ కుమార్ నర్సింగోజు.

మేడిపల్లి, వాయిస్ టుడే న్యూస్, జనవరి 20 : బంగ్లాదేశ్ మరియు రోహింగ్యా ముస్లిం చొరబాటుదారులను అరెస్టు చేసి తిప్పి పంపాలని నిర్వహించబోయే చలో బాలాపూర్ కార్యక్రమంకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్టు హిందూ న్యాయవాదుల జేఏసీ నాయకుడు నరేష్ కుమార్ నర్సింగోజు తెలిపాడు.మేడిపల్లి లోని ఉప్పల్ కోర్టు ప్రాంగణంలో హిందూ న్యాయవాది నర్సింగోజు నరేష్ కుమార్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో పాల్గొన్న న్యాయవాదులు, నాయకులు మాట్లాడుతూ, బంగ్లాదేశ్ అక్రమ చొరబాటుదారులు మరియు రోహింగ్యాల ప్రవేశం దేశ భద్రతకు, స్థానిక ప్రజల ఉపాధికి, సామాజిక శాంతి మరియు సామరస్యానికి తీవ్రమైన ముప్పుగా మారుతున్నదని అభిప్రాయం వ్యక్తం చేశారు. అక్రమంగా ప్రవేశించిన వారిని గుర్తించి వెంటనే దేశం నుంచి పంపించాలనీ,సరిహద్దు భద్రతను మరింత కఠినతరం చేయాలనీ డిమాండ్ చేశారు. అదేవిధంగా ఇప్పటికే భాగ్యనగరంలో(హైదరాబాద్?లో) అక్రమంగా నివసిస్తున్న బంగ్లాదేశ్ మరియు రోహింగ్యాలను గుర్తించి, వారిపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో న్యాయవాదులు శ్రీకాంతుడు,బజారు కిరణ్ గౌడ్, ఆలే నరేంద్ర, వెంకట్ రెడ్డి,వెంకటరాములు, శాగంటి రవి పాల్గొన్నారు.



## బహదూర్‌పల్లి హైస్కూల్ నందు విద్యార్థిని విద్యార్థుల చేత తడి చెత్త పొడి చెత్తపైన అవగాహన కార్యక్రమం

కుత్బుల్లాపూర్ జనవరి 22(వాయిస్ టుడే): దుండిగల్ సర్కిల్ పరిధిలో, స్పెషల్ శానిటేషన్ లో భాగంగా డిప్యూటీ కమిషనర్ ఎన్ .వెంకటేశ్వర్ నాయక్ బహదూర్ పల్లి హైస్కూల్ నందు విద్యార్థిని విద్యార్థుల చేత తడి చెత్త పొడి చెత్త పైన అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు, ప్రతి ఒక్కరూ మీ ఇంటి నుండి వచ్చే చెత్తను తడి చెత్తగా పొడి చెత్తగా వేరుచేసి ఇంటి వద్దకు వచ్చే స్వచ్ఛ ఆటో అందించాలని వివరించినారు, అదేవిధంగా పిల్లలు చేసే స్వచ్ఛత పైన ప్రతిజ్ఞ చేయించినారు, సర్కిల్ పరిధిలో గార్బేజ్ వనరబుల్ పాయింట్స్ గుర్తించి వాటిని శుభ్రపరచడం జరిగింది, ప్రతి ఒక్కరూ స్వచ్ఛత పాటించటం తమ బాధ్యతగా గుర్తించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, సింగల్ యూస్ ప్లాస్టిక్ నిషేధించాలని, బహిరంగ మలమూత్ర విసర్జన చేయకూడదని పబ్లిక్ టాయిలెట్ లను వాడాలని, సూచించినారు, ఈ కార్యక్రమంలో శానిటేషన్ డిప్యూటీ ఇంజనీర్ అన్వేష్ రెడ్డి, శానిటేషన్ అసిస్టెంట్ ఇంజనీర్ అశోక్ కుమార్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ పి. సాత్విక్, వార్డ్ జవాన్ లు, బహదూర్ పల్లి, గాగిలాపూర్, బౌరంపేట్ ,మల్లంపేట దొమ్మర పోచంపల్లి, గవర్నమెంట్ స్కూల్ పిల్లలు, పాల్గొన్నారు.

## స్కాలర్‌షిప్‌లు ఇంకెప్పుడు విడుదల చేస్తారు?

సికింద్రాబాద్ (వాయిస్ టుడే):ఏబీవీపీ గ్రేటర్ హైదరాబాద్ సిటీ సెక్రెటరీ పృథ్వి తేజ మాట్లాడుతూ, పెండింగ్?లో ఉన్న ఫీజు, రీయింబర్స్?మెంట్ బకాయిలు ఇంకెప్పుడు విడుదల చేస్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ పెండింగ్?లో ఉన్న ఫీజు రీయింబర్స్?మెంట్ బకాయిలను విడుదల చేస్తామని, ప్రతి విద్యార్థికి స్కాలర్?షిప్ ఇస్తామని చెప్పి, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు దాటిన ఇప్పటికీ పేద, మధ్యతరగతి విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు విడుదల చేయకపోవడం సిగ్గుచేటు. ముఖ్యమంత్రికి మెస్సీతో ఫుట్‌బాల్ ఆడటానికి డబ్బులు ఉంటాయి కానీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయడానికి డబ్బులు ఉండవా? అని ABVP ప్రశ్నిస్తుంది. బకాయిల కారణంగా ప్రభుత్వ యూనివర్సిటీలు మరియు కళాశాలల పరిస్థితి కూడా అగమ్యగోచరంగా మారింది. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా దాదాపు 9000 కోట్లు తెలంగాణ రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్?మెంట్ బకాయిలు ఉండటం సిగ్గుచేటు. పేద, మధ్యతరగతి విద్యార్థులకు సంజీవని లాగా ఉన్న ఫీజు రీయింబర్స్?మెంట్ పథకానికి తూట్లు పొడుస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వం. పెండింగ్‌లో ఉన్న ఫీజు, రీయింబర్స్?మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఏబీవీపీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుంది. లేని పక్షంలో రాష్ట్రంలో మరో ఉద్యమం మొదలవుతుందని హెచ్చరించారు.

## మాటలకంటే చెర్యలతో ప్రజల సమస్యలు పరిష్కారం : ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



కుత్బుల్లాపూర్ జనవరి 22( వాయిస్ టుడే) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వివిధ కాలనీల సభ్యులు, మరియు తదితరులు మేడ్చల్ జిల్లా బీఆర?స్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు.. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలియజేశారు. పలు కార్యక్రమాలలో పాల్గొనాలని వారిని ఆహ్వానించారు.



## మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ పలు ఆహ్వానాలను అందజేసిన నియోజకవర్గం ప్రజలు

కుత్బుల్లాపూర్ జనవరి 22( వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ నివాసం వద్ద నియోజకవర్గం ప్రజలు, పార్టీ నాయకులు మాజీ ఎమ్మెల్యే మర్యాదపూర్వకంగా కలిసి వివిధ ఆహ్వానాలను అందజేయడం జరిగింది.. మరియు బిఎస?న?ల్ రిటైర్డ్ ఎంప్లాయిస్ శ్రీశైలం గౌడ్ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ సానుకూలంగా స్పందించి ఆహ్వానాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు, నాయకులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు ,తదితరులు పాల్గొన్నారు.



## ఆన్ సైట్ కంపోస్టింగ్ పై అవగాహన కార్యక్రమం

### విద్యార్థులకు అవగాహన కల్పించిన బోడుప్పల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఏ. శైలజ.

బోడుప్పల్, వాయిస్ టుడే న్యూస్,జనవరి 22 : హైదరాబాద్ మహా నగర పాలక సంస్థ కమీషనర్ ఆదేశముల మేరకు గురువారం రోజు బోడుప్పల్ సర్కిల్ యందు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం లో భాగముగా ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాల విద్యార్థులకు తడి, పొడి మరియు హానికర చెత్త వ్యర్థాల వర్గీకరణ (వేస్ట్ సెగ్రిగేషన్) మరియు తడి చెత్తను అదే ప్రదేశంలో ఎరువుగా మార్చే ప్రక్రియ (ఆన్ సైట్ కంపోస్టింగ్) పై అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ అవగాహన కార్యక్రమం లో భాగంగా మేడిపల్లి జిల్లా పరిషత్ పాఠశాల యందు నిర్వహించిన కార్యక్రమం లో బోడుప్పల్ సర్కిల్ డిప్యూటీ కమీషనర్ ఎ. శైలజా పాల్గొని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్,పాఠశాల అధ్యాపకులు, మునిసిపల్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## చెంగిచెర్ల బరిలో యువ నాయకుడు గండు అంజి యాదవ్

బోడుప్పల్, వాయిస్ టుడే న్యూస్, జనవరి 22 : జిహెచంసి చెంగిచెర్ల సర్కిల్ 12వ డివిజన్ నుండి చెంగిచెర్ల రాజేష్ కాలనీ యువ నాయకుడు గండు అంజి యాదవ్ పోటీకి సిద్ధమవుతున్నారు. స్థానిక సమస్యలను పరిష్కార దిశగా అభివృద్ధి పథంలో అందరిని కలుపుకుంటూ ముందుకు సాగుతానని పట్టుదలతో జీవితంలో ఎలాంటి లక్ష్యాలైన సాధించుకోవచ్చని నిరంతరం మీ వెన్నంటి ముందుండి చెంగిచెర్ల 12వ డివిజన్ అభివృద్ధికై ఎల్లవేళలా పాటుపడతానని మీ స్థానిక బిడ్డగా మనస్ఫూర్తిగా నన్ను ఆశీర్వదిస్తారని కోరుకుంటున్నాను అని తెలిపారు.

## అభిమాన నేతకు ఆత్మీయ ఆహ్వానం, పలు వినతులు



కుత్బుల్లాపూర్ జనవరి 22 ( వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, సంక్షేమ సంఘాల సభ్యులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు, అభిమానులు బిఆర?స్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ కలిసి పలు ఆహ్వానాలు, వినతులు అందజేయగా సానుకూలంగా స్పందించారు.



## వాయిస్ టుడే 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ఘనంగా ఆవిష్కరణ

### – మున్నూరుకాపు సంఘం అధ్యక్షులు సర్ధార్ పుట్టం పురుషోత్తమ రావు పటేల్

హైదరాబాద్, జనవరి 22(వాయిస్ టుడే): నూతన సంవత్సరం సందర్భంగా వాయిస్ టుడే న్యూస్ ఛానల్, వార్తాపత్రిక ఆధ్వర్యంలో రూపొందించిన 2026 సంవత్సర నూతన క్యాలెండర్ను తెలంగాణ రాష్ట్ర మున్నూరుకాపు సంఘం కార్యాలయంలో సంఘం అధ్యక్షులు సర్ధార్ పుట్టం పురుషోత్తమ రావు పటేల్ గురువారం ఘనంగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సర్ధార్ పుట్టం పురుషోత్తమ రావు పటేల్ మాట్లాడుతూ వాయిస్ టుడే సంస్థకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజలకు నిజాయితీతో కూడిన, బాధ్యతాయుతమైన వార్తలను అందించడంలో మీడియా కీలక పాత్ర పోషిస్తోందని ప్రశంసిం చారు. మీడియా సమన్వయంతో పని చేయడం సమాజానికి ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్నూరుకాపు సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ బుక్క వేణుగోపాల్ పటేల్, నూతన సంవత్సర డైరీ ఆవిష్కరణ కమిటీ చైర్మన్, సంఘము రాష్ట్ర అధికార ప్రతినిధి మంగళరాపు లక్ష్మణ్ పటేల్, కో–చైర్మన్ ఈసంపల్లి వెంకన్న పటేల్, యంజాల పద్మయ్య పటేల్, పర్వతం సతీష్ కుమార్ పటేల్ అలాగే వాయిస్ టుడే సిబ్బంది దాదె వెంకట్ పటేల్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ప్రధానంగా నూతన సంవత్సరంలో వాయిస్ టుడే మరిన్ని ప్రజాహిత కార్యక్రమాలు నిర్వహిస్తూ, వార్తా రంగంలో విశ్వసనీయతను మరింత పెంచాలని ఈ సందర్భంగా పాల్గొన్నవారు ఆకాంక్షించారు.

## ఫతేనగర్ జీహెచ్‌ఎంసి ఎన్నికల బరిలో బీజేపీ నుంచి చివర్ల భరత్ కుమార్



కూకట్‌పల్లి, జనవరి 22(వాయిస్ టుడే): రాబోయే గ్రేటర్ ఎన్నికల్లో కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ నుంచి బీజేపీ కార్పొరేటర్ అభ్యర్థిగా తాను పోటీ చేయనున్నట్లు కూకట్ పల్లి నియోజకవర్గం బీజేపీ సోషల్ మీడియా కన్వీనర్ చివర్ల భరత్ కుమార్ వెల్లడించారు. గురువారం ఫతేనగర్‌లోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు సోషల్ మీడియా వేదికగా నిరంతరం ప్రచారం చేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నామని తెలిపారు. కూకట్ పల్లి నియోజకవర్గ పరిధిలోని కథ కాలనీతో పాటు అనేక ప్రాంతాల్లో బీజేపీని బలపర్చేందుకు సంవత్సరాలుగా క్రియాశీలకంగా పనిచేస్తున్నట్లు ఆయన గుర్తు చేశారు. పార్టీ కోసం చేసిన సేవలను గుర్తించిన మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా బిజెపి అధిష్టానం తనను కార్పొరేటర్ అభ్యర్థిగా బరిలో దింపేందుకు సానుకూలంగా స్పందిస్తున్నట్లు తెలిపారు. ఫతేనగర్ ప్రజల ఆశీస్సులతో తాను పోటీ చేసి ఘన విజయం సాధిస్తానని చివర్ల భరత్ కుమార్ ధీమా వ్యక్తం చేశారు.



## జగద్గిరిగుట్ట రోడ మేస్త్రి నగర్ డివిజన్‌లో ఘనంగా మార్కండేయ జయంతి వేడుకలు

### ముఖ్యఅతిథిగా హాజరైన కొలుకుల జైహింద్

కుత్బుల్లాపూర్ జనవరి 22 (వాయిస్ టుడే): జగద్గిరిగుట్ట డివిజన్ రోడ మేస్త్రి నగర్ డివిజన్ శివ మార్కండేయ స్వామి దేవాలయంలో గుదే రాజశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించిన మార్కండేయ జయంతి వేడుకల కార్యక్రమానికి కొలుకుల జైహింద్ ముఖ్యఅతిథిగా హాజరై స్వామి మార్కండేయుడికి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గాదే రాజశేఖర్ . తెలంగాణ సాయి. ఎర్ర శంకరయ్య. శ్రీరాములు. అశోక్. బాలకృష్ణ. వెంకటేష్. శేషారెడ్డి రాయి విగ్నేష్. కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే

హైదరాబాద్
శుక్రవారం 23 జనవరి 2026




## వాసన్ ఐ కేర్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఉచిత కంటి ఆపరేషన్లు

హైద్రాబాద్ (వాయిస్ టుడే): భారతదేశంలోని ప్రముఖ కంటి సంరక్షణ ప్రదాతలలో ఒకటైన వాసన్ ఐ కేర్ హాస్పిటల్స్, మెరుగైన దృష్టి సంరక్షణ ద్వారా సురక్షితమైన డ్రైవింగ్ ను ప్రోత్సహించే లక్ష్యంతో "డ్రైవర్ దృష్టి మెరుగైన దృష్టి ద్వారా రోడ్డు భద్రత" అనే రహదారి భద్రతా అవగాహన ప్రచారాన్ని ప్రారంభించింది. ఈ ప్రచారం జనవరి 11 నుండి ఫిబ్రవరి 11 వరకు నిర్వహించబడుతుంది.

రహదారి భద్రతను ప్రభావితం చేసే దృష్టి సమస్యలను ముందస్తుగా గుర్తించడం, క్రమం తప్పకుండా కంటి తనిఖీల ప్రాముఖ్యత గురించి డ్రైవర్లలో అవగాహన కల్పించడంపై ఈ ఈ కార్యక్రమం దృష్టి పెడుతుంది. ప్రచారంలో భాగంగా, వక్రీభవన లోపాలు, కంటిశుక్లం, ఇతర దృష్టి సంబంధిత పరిస్థితుల కోసం పరీక్షించడానికి డ్రైవర్లకు, ముఖ్యంగా వాణిజ్య డ్రైవర్లకు ఉచిత దృష్టి స్క్రీనింగ్ శిబిరాలను నిర్వహిస్తున్నారు. తదుపరి చికిత్స అవసరమయ్యే డ్రైవర్లను సమీపంలోని వాసన్ ఐ కేర్ సెంటర్ కు పంపుతారు. ఈ ప్రచారం అర్హత కలిగిన లబ్దిదారులకు ఉచిత కంటిశుక్లం శస్త్రచికిత్సలను (పరిమిత స్లాట్లు) అందిస్తుంది. ప్రీ-ఆపరేటివ్ ఇన్వెస్టిగేషన్లు, మందులు కూడా ఉన్నాయి. ఈ కార్యక్రమాన్ని వాసన్ ఐ కేర్ వైద్యులు డాక్టర్ నళిని కాంత. ఎం, డాక్టర్ ఉదిత్ అజ్మాని, డాక్టర్ నయన. టి, డాక్టర్ మనోజ్ కుమార్.పి, కె.రామ కృష్ణ (సిఐ), వినోద్ కుమార్ (ఎస?) మలక్ పేట్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సమక్షంలో ప్రారంభించారు. ఈ చొరవ ద్వారా, వాసన్ ఐ కేర్ హాస్పిటల్స్ అవగాహన మరియు అందుబాటులో ఉన్న నాణ్యమైన కంటి సంరక్షణ సేవల ద్వారా రోడ్డు భద్రత, సమాజ కంటి ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి తన నిబద్ధతను పునరుద్ఘాటిస్తుంది.

## లారీ ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి



కాజీపేట,వాయిస్ టుడే: కాజీపేట నుంచి మడికొండకు వెళ్లే హైదరాబాద్ జాతీయ రహదారిపై గురువారం మడికొండ మెయిన్ రోడ్ పై లారీ ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందిన ఘటన చోటు చేరుకుంది. కాజీపేట వైపు నుంచి మడికొండకు వెళ్తున్న ఆటోలో ప్రయాణిస్తున్న వ్యక్తి ప్రమాదవశాత్తు జారీ పడిపోగా ఆటో వెనకాలే వస్తున్న లారీ ఢీకొట్టడంతో స్పాట్ లోనే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మడికొండ పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మృతుడికి సంబంధించిన వివరాలు సేకరించే ప్రయత్నం చేశారు. మృతుడు బీహార్ కు చెందిన కూలీగా పోలీసులు అనుమానిస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఎంజిఎం ఆసుపత్రికి తరలించినట్టు మడికొండ సి.ఐ పుల్యాల కిషన్ తెలిపారు.



## ముంపు గ్రామాల సమస్యల పరిష్కారం కోసం కలెక్టర్‌కు వినతి పత్రం

బోయినపల్లి జనవరి 22 (వాయిస్ టుడే ప్రతినిధి) : భారతీయ జనతాపార్టీ బోయినపల్లి మండల శాఖ అధ్యక్షులు ఎడపల్లి పరశురామ్ ఆధ్వర్యంలో బోయిన్పల్లి మండలంలోని ముంపు గ్రామాలైన నీలోజిపల్లి, కొదురుపాక, మానువాడ, వరదవెల్లి గ్రామాల ప్రజల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గురువారం రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమా అగర్వాల్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండలాధ్యక్షులు గుడి రవీందర్‌రెడ్డి ,సీనియర్ నాయకులు కొండమ్ శ్రీనివాస్ రెడ్డి, అన్నమల్ల మోహన్ బాబు,శరత్, సారంపల్లి రాజు,నర్సయ్య,మధుకర్,మహేశ్, సాయికుమార్, ఆంజనేయులు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## వాహనాలను భద్రంగా.. బాధ్యతతో నడపాలి

**ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**వేములవాడలో జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు**

**హాజరైన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బీ గితే;**

**తిప్పపూర్ బస్ స్టాండ్ నుండి కోరుట్ల బస్ స్టాండ్ వరకు స్వయంగా ఆటో నడిపిన ఆది శ్రీనివాస్**

వేములవాడ; జనవరి 22 (వాయిస్ టుడే) : రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ప్రతి వాహనదారుడు తమ వాహనాన్ని భద్రంగా.. బాధ్యతతో నడపాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమెల్యే ఆది శ్రీనివాస్ పిలుపు నిచ్చారు. జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల (సడక్ సురక్ష అభియాన్) కార్యక్రమాన్ని వేములవాడ మున్సిపల్ పరిధిలోని తిప్పాపూర్ లో గురువారం జిల్లా రవాణా శాఖా ఆద్వర్యంలో నిర్వహించగా, ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బీ గితే హాజరై ప్రారంభించారు. ట్రాఫిక్ సిగ్నల్ రంగులలాగా సిద్ధం చేసిన బెలూన్లను, శాంతి కపోతాలను ఎగురవేసారు. రోడ్డు భద్రతకు సంబంధించిన స్టికర్లను వాహనాలకు అతికించారు. అనంతరం తిప్పాపూర్ బస్ స్టాండ్ కోరుట్ల బస్ స్టాండ్ వరకు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ స్వయంగా ఆటో నడుపుతూ వెళ్లారు.

# ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల అమలుకు ప్రత్యేక జాతీయ కమిషన్ ఏర్పాటు చేయాలి

**: ఓసి సామాజిక సంక్షేమ సంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు**



బషీర్ బాగ్ : జనవరి 22 ( వాయిస్ టుడే ): ఫిబ్రవరి 27కు బదులు 23 న డిల్లీలో జంతర్ మంతర్ వద్ద ఓసిల మహాధర్నా.... ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల పటిష్ట అమలుకు జాతీయ రాష్ట్రాల స్థాయిలో ప్రత్యేక ఓసి కమిషన్ ఏర్పాటు చేయాలని ఓసి సామాజిక సంక్షేమ సంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. గురువారం నగరంలో గండి పేట శివారు ప్రాంతం లో నిర్వహించిన ఓసి జేఏసీ జాతీయ ఐకాస నాయకుల సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఓసి జేఏసీ జాతీయ సలహాదారు పెండ్యాల కేశవ రెడ్డి , ప్రధాన కార్యదర్శి గట్టు మహేష్ బాబు, ఉపాధ్యక్షుడు బుచ్చిరాం రెడ్డి తో కలిసి సమాఖ్య జాతీయ జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు మాట్లాడుతూ రాజ్యాంగ బద్దంగా ఏర్పాటు చేసిన 10శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లపై రాజకీయ పబ్బం కోసం కొందరు ఆయా కులాల్లోని ప్రజలను మభ్య పెడుతూ అసత్య ప్రచారాలకు తెరలేపారని ఆరోపించారు. ఇకపై ఇలాంటి కుట్రలను సాగనివ్వబోమని హెచ్చరించారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల విషయంలో జరుగుతున్న కుట్రల విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు.

ఈడబ్ల్యూఎస్ విద్యార్థులకు విద్యా, ఉద్యోగ, పోటీ పరీక్షలలో వయోపరిమితిని పెంచాలని , ఈడబ్ల్యూఎస్ వారికి కేటాయించగా మిగిలిన బ్యాక్ లాగ్ పోస్టులను సైతం ఆ వర్గాల వారితోనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.

ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్ జారీకి 10లక్షల ఆదాయ పరిమితి పెంచాలన్నారు. ప్రస్తుతం ఉన్న 50శాతం రిజర్వేషన్లలో ఓసి వర్గాలవారికి రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. ఇట్టి దిమాండ్ల సాధనకు ముందుగా నిర్ణయించిన ఫిబ్రవరి 27 కు బదులు ఫిబ్రవరి 23సోమవారం ఢిల్లీ లోని జంతర్ మంతర్ వద్ద ఓసి జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన ఓసి ల జాతీయ స్థాయి మహాధర్నాకు రాజకీయాల కతీతంగా రాష్ట్ర వ్యాప్తంగా ఓసి సామాజిక వర్గీయులు తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఓసి జేఏసీ జాతీయ సలహాదారుడు పెండ్యాల కేశవ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గట్టు మహేష్ బాబు,ఉపాధ్యక్షుడు కటంగూరి బుచ్చిరాం రెడ్డి, అవోపా అధ్యక్షుడు రేణికుంట్ల నమశ్శివాయ ఉమ్మడి కరీంనగర్ జిల్లావీఓసి ఐకాస అధ్యక్షుడు జున్నూతుల రాజిరెడ్డి ఐకాస రాష్ట్ర ఉపాధ్యక్షుడు చందుపట్ల నరసింహా రెడ్డి , ఆర్గనైజింగ్ సెక్రటరీ చకిలం రమణయ్య, తౌట్ రెడ్డి రాజి రెడ్డి గౌతం శర్మ, అయిత బాల్ రాజేశం, ప్రభాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## సిట్ నోటీసులు రాజకీయ కక్షలే..

**కుట్రలు,కుంతంత్రాలను కాంగ్రెస్ సర్కారు ఒడిగట్టింది**

**ఎన్ని కేసులు పెట్టిన ప్రజల తరపున ప్రశ్నిస్తూనే ఉంటాం..**

**ప్రభుత్వ మాజీ ఛీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్**



హనుమకొండ, వాయిస్ టుడే: హరీష్ రావుకు, కేటీఆర్‌కు సిట్ నోటీసులు ఇవ్వడం రాజకీయ కక్ష సాధింపు చర్యలే అని ప్రభుత్వ మాజీ చీఫ్ విప్,మాజీ ఎమ్మెల్యే,బీఆర?స్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ "కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన ఈ రెండేళ్లలో కమిషన్ల పేరిట,నోటీసుల పేరిట,సిట్ పేరిట,విచారణల పేరిట ప్రతిపక్ష నాయకులను రాజకీయంగా వేధించే ప్రయత్నంచేస్తోందని.. ఇటీవల మాజీ మంత్రి హరీష్ రావు,పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్ కు సిట్ నోటీసులు ఇవ్వడం రాజకీయ కక్ష సాధింపు చర్యలేనని తెలంగాణ సమాజం భావిస్తోందన్నారు. పాలన చేత కాక ప్రజల తరపున ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష నేతలను కాంగ్రెస్ సర్కారు టార్గెట్ చేస్తోందని,కమిషన్ల పేరిట,విచారణ పేరుతో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ స్థాయిని తగ్గించాలని,తప్పుగా చూపాలనే కుట్రలు,కుంతంత్రాలకు కాంగ్రెస్ సర్కారు ఒడిగట్టిందని మండిపడ్డారు. పాలకులు,ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసినా,ఎంత వేధించాలని చూసిన బాధ్యత గల ప్రతిపక్షంగా,ఉద్యమకారులుగా,స్వరాష్ట్ర సాధకులుగా కేసీఆర్,కేటీఆర్,హరీష్ రావు న్యాయస్థానాల మీద,ప్రజాస్వామ్యంపై గౌరవంతో నిజాయితీగా సమాధానాలు ఇస్తూనే ప్రజల తరపున పోరాడుతారన్నారు. 420హామీలు,6 గ్యారంటీలు అమలు చేతకాకే ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష నాయకులను కాంగ్రెస్ ప్రభుత్వం ఇబ్బంది పెట్టాలని చూస్తోందని విమర్శించారు. ఉద్యమబిడ్డలుగా కేసులు,నోటీసులు వారికి ఏం కొత్త కావని..ప్రతిపక్ష నాయకులను వేధించడం ద్వారా పాలకులు ప్రజల దృష్టి మరల్చాలని అనుకోవడం వారి అవివేకం మాత్రమే అని దుయ్యబట్టారు. వారి చిల్లర చేష్టలకు బీఆరస్ నాయకులు,కార్యకర్తలు అదరరు బెదరరని మండిపడ్డారు. 2 ఏండ్లలో అమలు కాని హామీలు ఇచ్చి ఎగవేతలు,కోతలతో ప్రభుత్వాన్ని నడుపుతున్న కాంగ్రెస్ పార్టీ,ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత మొదలైందన్నారు. వ్యతిరేకత కప్పి పుచ్చుకోలేక డైవర్షన్ పాలిటిక్స్ కాంగ్రెస్ చేస్తోందని.. ఎన్ని చేసిన,ఎన్ని కేసులు పెట్టిన ప్రజల తరపున ప్రశ్నిస్తూనే ఉంటాన్నారు. ప్రజా క్షేత్రంలో ప్రజల తరపున పోరాడుతామని,బీఆర?స్ అగ్ర నాయకత్వానికి గులాబీ దండు ఎల్లవేళలా తోడుగా ఉంటుందని వినయ్ భాస్కర్ తెలియజేశారు.



## గ్రామంలో విస్తృత పర్యటన ప్రజా సమస్యలపై ప్రత్యక్ష పరిశీలన

**వేసవి కాలంలో తాగు నీటి ఎద్దడి కి చర్యలు**

**గ్రామంలో చేతి పంపుల బిగింపు**

**సమస్యల పరిష్కారానికి నిరంతర కృషి : బోయినపల్లి సర్పంచ్ నల్ల మోహన్**



బోయినపల్లి జనవరి 22 (వాయిస్ టుడే ప్రతినిధి): గ్రామాభివృద్ధే లక్ష్యంగా, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా బోయినపల్లి గ్రామ సర్పంచ్ నల్ల మోహన్ ఉదయం నుంచి సాయంత్రం వరకు గ్రామంలో విస్తృతంగా పర్యటిస్తూ ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుంటున్నారు. వార్డు సభ్యులతో కలిసి పలు వార్డుల్లో పర్యటించిన సర్పంచ్, గ్రామంలో నెలకొన్న సమస్యలపై ప్రజల అభిప్రాయాలను తెలుసుకొని, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.గ్రామం లో గత పది ఏళ్ళుగా మురుగు కాలువలు శుభ్రం చేయక మురుగు వాసన తో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలుసుకొని ప్రత్యేక ప్రణాళిక తో బస్టాండ్ ప్రాంతం లో ప్రధాన వీధులలో కూలీలను ఏర్పాటు చేసి కాలువలు శుభ్రం చేయిస్తున్నారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ మెరుపుల చందన జలంధర్ ,వార్డు సభ్యులతో కలిసి ఇంటింటా తిరుగుతూ ప్రజలను పలకరించారు. గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్నాయో అడిగి తెలుసుకొని, ప్రజల నుంచి వచ్చిన ప్రతి సమస్యను గమనించి త్వరలోనే పరిష్కరిస్తామని భరోసా కల్పించారు.గ్రామం లో కుక్కల బెడద నివారణ చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. అనంతరం గ్రామంలోని వాటర్ ట్యాంక్‌ను, అలాగే చెరువు సమీపంలో ఉన్న మంచినీటి బావిని పరిశీలించారు. గ్రామ ప్రజలకు నిరంతరంగా త్రాగునీరు అందేలా ఎలాంటి నిర్లక్ష్యం జరగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. గ్రామం లో చేతి పంపులు బిగించేస్తున్నారు.ప్రజల ప్రాథమిక అవసరాలైన త్రాగునీరు, వైద్యం వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ చూపుతామని సర్పంచ్ నల్ల మోహన్ స్పష్టం చేశారు. గ్రామాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని, ప్రజల సహకారంతోనే బోయినపల్లి నీ ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని ఈ సందర్భంగా పాలకవర్గ సభ్యులు పేర్కొన్నారు. సర్పంచ్, ఉప సర్పంచ్ వార్డు సభ్యుల పర్యటనతో గ్రామ ప్రజల్లో నూతన ఉత్సాహం కనిపించిందని స్థానికులు తెలిపారు.

## ఎర్రబెల్లి పగటి కలలు మానుకోవాలి

**ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలకు దయాకర్ రావును పిలిచి బట్టలు పెడతాం**

**వర్ధన్నపేట మున్సిపాలిటీపై ఎగిరేది కాంగ్రెస్ జెండానే..**

**100 పడకల ఆసుపత్రిపై మాజీ మంత్రివి పచ్చి అబద్ధాలు**

**కాంగ్రెస్ అధికార ప్రతినిధి నిమ్మాని శేఖర్ రావు**



హనుమకొండ, వాయిస్ టుడే: వర్ధన్నపేట మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయని వర్ధన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్ అధికార ప్రతినిధి నిమ్మాని శేఖర్ రావు తీవ్రంగా మండిపడ్డారు. గురువారం వర్ధన్నపేటలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత బీఆర?స్ ప్రభుత్వ హయాంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పేరుతో పేదలను మోసం చేశారని శేఖర్ రావు విమర్శించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్లను త్వరితగతిన పూర్తి చేసి ఆ గృహప్రవేశ కార్యక్రమాలకు మాజీ మంత్రి ఎర్రబెల్లిని ముఖ్య అతిథిగా పిలుస్తామని,ఆయనకు నూతన వస్త్రాలు పెట్టి మరీ కాంగ్రెస్ ప్రభుత్వ అభివృద్ధిని చూపిస్తామని ఎద్దేవా చేశారు. పేదల సొంతింటి కలను నిజం చేస్తున్నది ఇందిరమ్మ రాజ్యమేనని ఆయన స్పష్టం చేశారు. ఆసుపత్రిపై అసత్య ప్రచారాలు వర్ధన్నపేటలో 100 పడకల ఆసుపత్రి దారి మళ్లుతోందన్న వార్తల్లో ఏమాత్రం సత్యం లేదని.. ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. గతంలో భూ కేటాయింపుల్లో ఉన్న సాంకేతిక లోపాలను సరిదిద్ది, ప్రజలందరికీ అందుబాటులో ఉండేలా శాశ్వత ప్రాతిపదికన ఆసుపత్రిని నిర్మిస్తున్నామని వివరించారు. అధికారంలో ఉన్నప్పుడు పట్టించుకోని ఎర్రబెల్లి ఇప్పుడు రాజకీయ ఉనికి కోసం అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

### మున్సిపాలిటీపై హస్తం జెండా ఖాయం..

వర్ధన్నపేట మున్సిపాలిటీలో 12వార్డులకు 12 గెలుస్తామని బీఆర?స్ నాయకులు చెప్పుకోవడం కేవలం భ్రమ మాత్రమేనని.. వర్ధన్నపేట మున్సిపాలిటీపై ఎగిరేది కచ్చితంగా కాంగ్రెస్ పార్టీ జెండానే అని శేఖర్ రావు ధీమా వ్యక్తం చేశారు. గత పదేళ్లలో జరిగిన అవినీతిని ప్రజలు ఇంకా మర్చిపోలేదని,మున్సిపల్ ఎన్నికల్లో బీఆర?స్?కు చెంపదెబ్బ తప్పదని హెచ్చరించారు. ఎవరో కొందరు పాత నాయకులకు కండువాలు కప్పినంత మాత్రాన క్షేత్రస్థాయిలో ఉన్న కాంగ్రెస్ బలాన్ని తగ్గించలేరని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ,చిటూరి అశోక్,అనిమిరెడ్డి కృష్ణారెడ్డి,మైస సురేష్ కుమార్ తో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.



## టియూడబ్ల్యూజే (ఐజేయూ) డైరీని ఆవిష్కరించిన వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద

వరంగల్ ( వాయిస్ టుడే ) జనవరి 21 : టీయూడబ్ల్యూజే (ఐజేయూ) వరంగల్ జిల్లా యూనిట్ ఆధ్వర్యంలో టి యు డబ్యూజే డైరీ ఆవిష్కరణ కార్యక్రమం గురువారం వరంగల్ జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రారంబించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వానికి సమాజానికి మధ్యలో వారదిగా ఉన్న జర్నలిజం పాత్ర గొప్పది. ఇందులో మెరుగైన జర్నలిజం కోసం యూనియన్ల భాద్యత మరి గొప్పదని వ్యా ఖ్యానించారు. ఈరోజు తన చేతుల మీదుగా డైరీఆవిష్కరణ చేయడం సంతోషంగా ఉందన్నారు. ఇంతటి సుదీర్ఘ చరిత్ర కల్గిన ఇండియన్ జర్నలిస్టు యూనియన్ సేవలు సమాజానికి మరింతగా దోహదపడాలన్నారు. మెరుగైన సమాజం కోసం ప్రతిఒక్కరు భాద్యతగా ఉండలని అందులో తానుకూడా ముందు వరుసలో ఉంటానని జిల్లా కలెక్టర్ సత్యశారద తెలిపారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే (ఐజేయూ) వరంగల్ జిల్లా అధ్యక్షులు శ్రీ రాం రాంచందర్,ప్రధాన కార్యదర్శి మట్టా దుర్గా ప్రసాద్, ఉపాధ్యక్షులు మహాదేవుని జగదీష్,సహాయ కార్యదర్శులు బొమ్మగాని సతీష్ కుమార్,చింత నూరి రాజు,బాదవత్ బాలాజీ, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అద్యక్షులు కందుల శ్రీధర్, జిల్లా నాయకులు పిన్న శివకుమార్,మహేష్ కుమార్ లు పాల్గొన్నారు.

# తెలంగాణ మైనారిటీ సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాల అడ్మిషన్లు ప్రారంభం

**మైనార్టీ పిల్లలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి ప్రిన్సిపల్ ఎన్ సత్యలక్ష్మి...**

**అడ్మిషన్ల పోస్టర్ విడుదల చేసిన మైనార్టీ నాయకులు**




హుస్నాబాద్, వాయిస్ టుడే ప్రతినిధి జనవరి 22 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని తెలంగాణ మైనారిటీ సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలలో 2026 సంవత్సరానికి గాను అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని ప్రిన్సిపల్ ఎన్ సత్యలక్ష్మి తెలిపారు ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సత్యలక్ష్మి మాట్లాడుతూ ఈరోజు మైనార్టీ నాయకుల ఆధ్వర్యంలో అడ్మిషన్ల పోస్టర్ విడుదల చేశామని ఈ సందర్భంగా మైనార్టీ పిల్లలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు ఈ సంవత్సరం నుండి 5క్లాస్ లో ఖాళీలు ఉన్నాయని అందులో మొత్తం 20 సీట్లు ఉన్నాయని ఎస్సీ 5 ఓసి2 ఎస్టి 3 ఉన్నాయని తెలిపారు అయితే ఇంటర్మీడియట్ కళాశాలలో కూడా అడ్మిషన్ పొందవచ్చు ని తెలిపారు అయితే ప్రభుత్వం ప్రతి మైనార్టీ పిల్లల కోసం సంవత్సరానికి లక్ష రూపాయల వరకు ఖర్చు చేస్తుందని అంతేకాకుండా ఇస్లామిక్ సాంప్రదాయాల ప్రకారం అరబిక్ క్లాసులు ఉర్దూ బోధన తదితర సౌకర్యాలు కల్పిస్తున్నామని మరియు మైనార్టీ పిల్లల కోసం నమాజ్ మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో కురాన్ గ్రంథాలను కూడా ఏర్పాటు చేశామని తెలియజేశారు అంతేకాకుండా పిల్లల కోసం హాస్టల్ వసతి కల్పించామని అందులో పిల్లలకు ప్రతి సంవత్సరం టెక్స్ట్ బుక్స్ నోట్ బుక్స్ సంవత్సరం మొత్తం కంప్లీట్ అయ్యేవరకు ఇస్తున్నామని తెలియజేశారు మరియు ఒక స్కూల్ డ్రెస్ ఒక సివిల్ డ్రెస్సు మరియు స్పోర్ట్స్ డ్రెస్ అంతేకాకుండా బెడ్ షీట్ ఒక కార్పెట్ పిల్లోస్ మొత్తంగా నాలుగు రకాల ఐటమ్స్ ఇస్తున్నామని తెలిపారు మరియు ఒక కాస్మోటిక్ కిట్టు కూడా దాంతోపాటు ప్లేటు గ్లాసు బౌలు వాటికి సంబంధించిన స్పూన్లు వాటి సౌకర్యాలు కల్పిస్తున్నామని కాబట్టి మైనార్టీ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మైనార్టీ పాఠశాలలో చేరి భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో జామ మసీద్ ప్రధాన కార్యదర్శి హాసన్ మాట్లాడుతూ మైనార్టీ విద్యార్థు లు హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలో ఉన్న రెసిడెన్షియల్ పాఠశాలను వినియోగించుకోవాలని మేము కూడా మాకు వీలైనంతగా మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో స్కూలు అభివృద్ధి చేయడానికి కృషి చేస్తామని మైనార్టీ తల్లిదండ్రులు గమనించి పిల్లలను అధిక సంఖ్యలో పాఠశాలలో చేర్పించి హుస్నాబాద్ నియోజకవర్గంలో మైనార్టీ పాఠశాలకు ఒక గుర్తింపు రావాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఎన్ సత్యలక్ష్మి మరియు ఉపాధ్యాయ బృందం నాన్ టీచింగ్ సిబ్బంది జమ మసీద్ ప్రధాన కార్యదర్శి ఎండి హసన్ ఎండి కుదరత్ అలీ జాయింట్ సెక్రెటరీఎండి సాజిద్ మైనార్టీ నాయకులు అబ్దుల్ బారే ఎమ్మేరెహమాన్ నైముద్దీన్ సలీముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ భద్రత మాసోత్సవాలలో భాగంగా విద్యార్థులచే ర్యాలీ

**విద్యార్థి దశనుండే ట్రాఫిక్ పై అవగాహన పెంచుకోవాలి**

హుస్నాబాద్, వాయిస్ టుడే ప్రతినిధి జనవరి 22 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ యోగేశ్వర్ జాదవ్ ఆధ్వర్యంలో పట్టణంలో స్థానిక మల్లెచెట్టు చౌరస్తా నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు జాతీయ భద్రత మాసోత్సవాలలో భాగంగా వివిధ పాఠశాలల విద్యార్థులచే భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంవిఐ యోగేశ్వర్ జాదవ్ మాట్లాడుతూ రోడ్డు భద్రత పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు.రోడ్లపై క్రాసింగ్ క్రాస్ చేయవద్దని డ్రైవింగ్ చేసేటప్పుడు జాగ్రత్తగా ఉండాలన్నారు.మద్యం తాగి వాహనాలు నడుపవద్దని డ్రైవర్లను కోరారు. ఈ నెల 31వరకు జాతీయ భద్రత మాసోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. విద్యార్థి దశనుండే ట్రాఫిక్ పై అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసులు విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# స్వలాభం కోసమే హుస్నాబాదును కరీంనగర్లో కలిపేందుకు మంత్రి పొన్నం కుట్రలు

**బిఆర్డిఓ, ఎసిపి కార్యాలయాల ఏర్పాటు కోసం కాంగ్రెస్ నాయకులు ధర్నాలు చేయలేదా...?**

**బీఆర్ఎస్ హయాంలో తప్ప ఈ రెండేళ్లలో హుస్నాబాద్ లో జరిగిన అభివృద్ధి ఏమీ లేదు.**

**కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించింది.**

**అందుకే ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ బాకీ కార్డును పంపిణీ చేస్తున్నాం**

**వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్నాం...**

**బీఆర్ఎస్ పార్టీ ఇంటింటి ప్రచార కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీష్ కుమార్**






హుస్నాబాద్, వాయిస్ టుడే ప్రతినిధి జనవరి 22 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ బాకీ కార్డ్ పంపిణీ లో భాగంగా మాట్లాడుతూ.. తన రాజకీయ లబ్ది కోసమే హుస్నాబాద్ ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్ ను కరీంనగర్లో విలీనం చేసేందుకు కుట్రలు చేస్తున్నాడని మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీష్ కుమార్ ఆరోపించారు. గురువారం సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లోని హనుమకొండ రోడ్డు నుంచి సిద్దిపేట రోడ్డు వరకు స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ బాకీ కార్డులను పంపిణీ చేశారు. వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు.

ఈ సందర్భంగా సతీష్ కుమార్ మాట్లాడుతూ గతంలో హుస్నాబాద్, కోహెడ, అక్కన్నపేట మండలాలను అశాస్త్రీయంగా, ప్రజల ఆకాంక్షలకు విరుద్ధంగా సిద్దిపేట జిల్లాలో కలిపారని మంత్రి పొన్నం మాట్లాడడం ఆయన అవగాహన రాహిత్యానికి నిదర్శనం అన్నారు. జిల్లాల ఏర్పాటు సమయంలో ఈ మూడు మండలాల్లో గ్రామాల వారీగా గ్రామసభలు నిర్వహించి ప్రజాభిప్రాయం మేరకే శాస్త్రీయంగానే సిద్దిపేటలో కలిపామనేది ఆయన తెలుసుకోవాలన్నారు. ఏ జిల్లాకు మారినప్పటికీ మాకు ఆర్డిఓ, ఏసీపీ కార్యాలయాలు ఉంటే చాలు అని స్వయంగా కాంగ్రెస్ నాయకులు ధర్నాలు చేశారనేది గుర్తుపెట్టుకోవాలన్నారు. కాంగ్రెస్ నాయకులు చేస్తున్న ధర్నా టెంట్ వద్దకు వెళ్లి తానే స్వయంగా హామీ ఇచ్చానని, ఇది ఇక్కడి కాంగ్రెస్ నాయకులకు తెలియదా అని ప్రశ్నించారు. కరీంనగర్ లో కలపాలని ప్రజలు ఎవరు కోరుకోవడం లేదని, మంత్రి తన ప్రయోజనం కోసం మాత్రమే కొత్త వివాదానికి తెరలేపుతూ ప్రజల మధ్య చిచ్చు పెట్టాలని చూస్తున్నాడని అన్నారు. మరోసారి కరీంనగర్ లో విలీనం అనే మాట ఎత్తితే ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.

అలాగే గడిచిన రెండేళ్లుగా ఎంతో అభివృద్ధి చేస్తానని చెప్పుకుంటున్న మంత్రి పొన్నం ప్రభాకర్ ఇప్పటివరకు ఇక్కడ పూర్తిచేసిన పని ఏ ఒక్కటి కూడా లేదన్నారు. ప్రజలను మభ్య పెట్టేందుకు రింగురోడ్డు అని అది అని ఇది అని మాటలు చెప్పడం తప్ప చేతల్లో కనిపించడం లేదని విమర్శించారు. ఐఓసీ భవనం ఊరికి దూరంగా కట్టారని ఒక కేబినెట్ మంత్రిగా ఉండి మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఆయనే మంజూరి చేశానని చెప్పుకుంటున్న 250 పడకల దవాఖాన భవనం కోసం వేరేచోట భూమి లేక పక్కాగా ఉన్న పాత భవనాన్ని కూల్చివేశారు అనేది గుర్తుంచుకోవాలన్నారు. కాగా ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఉచిత బస్సు ప్రయాణం హామీ తప్ప ఏ ఒక్కటి నెరవేర్చడం లేదన్నారు. ప్రజలకు హామీ ఇచ్చి ఎగ్గొట్టిన బాకీల గురించి ప్రజలకు వివరిస్తున్నామని తెలిపారు. ప్రజలకు బాకీ పడ్డ సొమ్మును కాంగ్రెస్ ప్రభుత్వం చెల్లించాల్సిందేనన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు తెలియజేయడంతో పాటు వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేయాలని కోరుతూ ఇంటింటి ప్రచారం ప్రారంభించినట్లు సతీష్ కుమార్ వివరించారు. హుస్నాబాద్ పట్టణ ప్రజల మద్దతుతో, కార్యకర్తల కృషితో మూడోసారి కచ్చితంగా హుస్నాబాద్ మున్సిపల్ లో గులాబీ జెండాను ఎగరవేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్యస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



## బీఆర్యస్ పార్టీలోకి అల్లిపూర్ కాంగ్రెస్ నాయకుల చేరిక

**ఎమ్మెల్యే మాణిక్ రావు సమక్షంలో నాయకులకు గులాబీ కండువాలు**

ఝరాసంగం జనవరి, 22 (వాయిస్ టుడే): జహీరాబాద్ మండల కేంద్రమైన గ్రామము అల్లిపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు భారీ సంఖ్యలో బీఆర్యస్ పార్టీలో చేరారు. ఈ చేరిక కార్యక్రమం జహీరాబాద్ ఎమ్మెల్యే గారి క్యాంపు కార్యాలయంలో ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో గౌరవ శాసనసభ్యులు శ్రీ కొనింటి మాణిక్ రావు, ఎన్నికల ఇన్‌చార్జీ దేవీప్రసాద్, డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్ సమక్షంలో అల్లిపూర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన సుమారు 30 మంది నాయకులు బీఆర్యస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో హంజా, రాజు, రవి, కృష్ణ, అరుణ్, వినోద్, పురుషోత్తం, బన్నీ, చక్రవర్తి, మోహన్ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాణిక్ రావు, ఎన్నికల ఇన్‌చార్జీ దేవీప్రసాద్, డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్ గార్లు నూతనంగా పార్టీలో చేరిన నాయకులకు గులాబీ కండువాలు కప్పి బీఆర్?ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ, కేసీఆర్ నాయకత్వంలో బీఆర్?ఎస్ పార్టీ అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల పట్ల ఆకర్షితులై పార్టీలో చేరినట్లు తెలిపారు. రానున్న ఎన్నికల్లో బీఆర్యస్ విజయం కోసం కలిసికట్టుగా పనిచేస్తామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నామ రవికిరణ్, నరసింహ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, బాబు, తిరుపతి రెడ్డి, అంజన్న, నవీన్, దన్ను, యదుల్లా తదితరులు పాల్గొన్నారు.



## కన్నుల పండుగగా శ్రీమార్కండేశ్వర జయంతి

ఝరాసంగం జనవరి22 (వాయిస్ టుడే): జహీరాబాద్ బాలుడిగానే యముడిని జయించి, శివుని ఆశీస్సులతో చిరంజీవత్వాన్ని పొందిన సద్గుణ భక్త మార్కండేశ్వర జయంతి జహీరాబాద్ పట్టణంలో బుధవారం సాయంత్రం కన్నుల పండుగగా జరిగింది. పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన శ్రీమార్కండేశ్వర జయంతోత్సవ కార్యక్రమం లో మార్కండేశ్వర ప్రతిమను రథం పై ఆసీనులను చేసి భాజ భజంత్రీ ల మధ్య ఊరేగిస్తూ శోభాయాత్ర నిర్వహించారు. షోలాపూర్ జగదాంబ జీజావ్ ప్రతిష్టాన్ డోల్ తాషా పథక్ కు చెందిన 30 కళాకారుల బృందం భజంత్రీలు వాయిస్తూ ప్రదర్శించిన విన్యాసాలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ శోభాయాత్ర మార్కండేశ్వర మందిరం నుండి ప్రారంభమై రాచన్నపేట్, హనుమాన్ మందిరం, ప్రధాన చౌరస్తా, అంబేద్కర్ చౌరస్తా మీదుగా భవాని మందిరం చేరుకొంది. అత్యంత వైభవంగా జరిగిన ఈ శోభాయాత్ర స్థానిక పద్మశాలి సంఘం అధ్యక్షులుగడ్డం జనార్దన్ నేత్రుత్వంలో కొనసాగగా పద్మశాలి కార్యవర్గం సహాయ సహకారాలు అందించింది. శోభయాత్రను తిలకించడానికి పద్మశాలీయులతో పాటు పట్టణానికి చెందిన ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## హుజూర్ నగర్ మున్సిపల్ కమిషనర్గా శ్రీనివాస్ బాధ్యతలు



హుజూర్‌నగర్ జనవరి 22 (వాయిస్ టుడే ప్రతినిధి): హుజూర్‌నగర్ మున్సిపల్ కమీషనర్ గా బి.శ్రీనివాస్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేసిన కె శ్రీనివాసరెడ్డి ఆలేరు మున్సిపాలిటీకి బదిలీ కావడంతో ఆయన స్థానంలో శ్రీనివాసులు హుజూర్‌నగర్ కు వచ్చారు. మున్సిపల్ కార్యాలయ సిబ్బంది శ్రీనివాసరెడ్డి కి వీడ్కోలు పలుకుతూ నూతన కమిషనర్ శ్రీనివాస్ కు స్వాగతం పలికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపాల్ సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు.

## ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే రాజకీయ కక్ష్య సాధింపులా

**ఎస్సి కార్పొరేషన్ మాజీ చేర్మెన్ వై.నరోత్తం.**



ఝరాసంగం జనవరి 22 (వాయిస్ టుడే): జహీరాబాద్ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండ ప్రజలను మోసం చేస్తుంటే హామీలను వెంటనే అమలుచేయాలని ప్రశ్నిస్తే మా పార్టీ నాయకులపై కక్షసాధింపు చర్యలకు పాల్పడటం కాంగ్రెస్ పార్టీ దుర్మార్గపు చర్య, కాంగ్రెస్ అవినీతిని ప్రశ్నిస్తే మాజీ మంత్రి హరీష్ రావు పై సిట్ విచారణ పేరుతో వేధింపులకు గురి చేయడం దారుణం ఇటువంటి పిరికి చర్యలకు బిఆరస్ పార్టీ ఏమాత్రం భయపడేది లెదు ఇంకా అవినీతి గురించి ఎక్కువ ప్రశ్నిస్తూనే ఉంటాం, ఎన్నికల ముందు ఇలాంటి చీప్ ట్రిక్కులు చేయడం కాంగ్రెస్ పార్టీకి అలవాటే, కాంగ్రెస్ పార్టీ కుట్రలను ప్రజలు గమనిస్తూనే ఉన్నారు రాబోయే రోజుల్లో ప్రజలే కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పడం ఖాయం.

## కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి మయూరి సింగ్‌కు శంషాబాద్ విమానాశ్రయంలో ఘన స్వాగతం

**జహిరాబాద్ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆస్మా**



ఝరాసంగం జనవరి 22 (వాయిస్ టుడే) : జహిరాబాద్ కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మయూరి సింగ్ గారిని శంషాబాద్ విమానాశ్రయంలో శాలువాతో సన్మానించి తెలంగాణ రాష్ట్రంలోకి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి సునీతరావు.కలిసి జహీరాబాద్ నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అస్మా. మయూరి సింగ్ గారికి స్వాగతం తెలిపారు.

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
శుక్రవారం 23 జనవరి 2026

# సిరిసిల్ల ప్రజల ఆశీర్వాదంతో మున్సిపల్ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరడం ఖాయం

**సిరిసిల్ల అభివృద్ధి ప్రజల కళ్లముందే ఉంది -- కాంగ్రెస్ మాటలే మిగిలాయి.**

**ప్రతి ఇంటికి బీఆర్‌యస్ అభివృద్ధి ప్రతి గడప కు కాంగ్రెస్ బాకీ కార్డు.**

**సిరిసిల్ల మున్సిపల్ వార్డు ఇంచార్జిలతో బీఆర్‌యస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమావేశం**



సిరిసిల్ల; జనవరి 22 (వాయిస్ టుడే) : రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని సిరిసిల్ల మున్సిపల్ ఎన్నికల్లో ప్రజల ఆశీర్వాదంతో గులాబీ జెండా నే ఎగరబోతుందని మెజారిటీ వార్డులను గెలవడమే లక్ష్యంగా బీఆర్‌యస్ పార్టీ ముందుకు సాగుతుందని బీఆర్‌యస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ భవన్, సిరిసిల్లలో మున్సిపల్ ఎన్నికల పై వార్డు ఇంచార్జిలతో నిర్వహించిన సమావేశంలో ఆయన దిశానిర్దేశం చేశారు. సిరిసిల్ల ఒకప్పుడు ఎలా ఉందో, బీఆర్?ఎస్ పాలనలో ఇప్పుడు ఎలా అభివృద్ధి చెందిందో ప్రజలకు స్పష్టంగా వివరించాలని కేటీఆర్ సూచించారు. మన పని మనమే చెప్పుకోవాలా వేరే ఎవరు చెప్పరు" అని ఆయన స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల తర్వాత ఇక స్థానిక ఎన్నికలు ఉండవని, నేరుగా సాధారణ ఎన్నికలే ఉంటాయని పేర్కొంటూ, సిరిసిల్ల మున్సిపాలిటీ గెలవడమే కాదు. అన్ని వార్డులను బీఆర్‌యస్ కైవసం చేసుకోవాల్సిందే అని స్పష్టంగా చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం జిల్లాల పునర్విభజన పేరుతో గందరగోళం సృష్టిస్తోందని కేటీఆర్ మండిపడ్డారు. రాజన్న సిరిసిల్ల జిల్లాను ఎత్తివేయాలనే కుట్రలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నారని, ఈ అంశం సిరిసిల్ల ప్రజలు, న్యాయవాదులు, మేధావుల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తోందని తెలిపారు. జిల్లాలను ఎత్తివేయడానికి సిద్ధమైన ప్రభుత్వం సెస్‌ను కూడా ఎత్తివేయడంలో ఆశ్చర్యం లేదని విమర్శించారు. రేవంత్ రెడ్డి పాలనను తుగ్లక్ తరహా నిర్ణయాల పాలనగా అభివర్ణించారు.సర్పంచ్ ఎన్నికల ఫలితాలతో కాంగ్రెస్ షాక్‌లో ఉందని, అందుకే కార్పొరేషన్ ఎన్నికలు పెట్టడానికి భయపడుతోందని కేటీఆర్ అన్నారు. రాష్ట్రంలో 40 శాతం పైగా సర్పంచ్ స్థానాలను బీఆర్?ఎస్ కైవసం చేసుకుందని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు వేళ్ల మీద లెక్కపెట్టే స్థానాలను కూడా గెలవ లేదన్నారు. సిరిసిల్ల పట్టణం గత 35 ఏళ్లుగా కాంగ్రెస్?కు దూరంగా ఉందని, బీఆర్‌యస్ ఆవిర్భావం తర్వాత మున్సిపాలిటీపై పూర్తి ఆధిపత్యం సాధించామని కేటీఆర్ పేర్కొన్నారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు సింగిల్ డిజిట్ కూడా దాటలేని పరిస్థితిలో ఉన్నాయని అన్నారు. బీఆర్‌యస్ చేసింది ప్రతి ఇంటికి చెప్పాలా కాంగ్రెస్ బాకీ కార్డు ప్రతి గడపకు తీసుకెళ్లాలి అని కేటీఆర్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు ఎంతవరకు అమలయ్యాయో, వృద్ధులు, మహిళలు, రైతులు, నేతన్నలు, రిటైర్డ్ ఉద్యోగులకు ప్రభుత్వం ఎంత బాకీ పెట్టిందో ప్రజలకు వివరించాలని సూచించారు. సంక్రాంతి దాటినా రైతు బంధు రాలేదని, బతుకమ్మ చీరల ఆర్డర్లు ఇవ్వలేదని, రిటైర్డ్ ఉద్యోగులకు పింఛన్లు కూడా దిక్కు లేని పరిస్థితి ఉందని విమర్శించారు. నేతన్నలకు నిజమైన అండగా నిలిచింది కేవలం బీఆర్‌యస్ ప్రభుత్వమేనని గుర్తు చేశారు. సిరిసిల్ల మున్సిపల్ ఎన్నికలను నేరుగా తానే పర్యవేక్షిస్తానని ప్రకటించిన కేటీఆర్, ప్రజలు ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బీఆర్‌యస్ వైపే ఉన్నారని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్‌కు బీఆర్‌యస్ ఫీవర్ పట్టుకుందని, సిరిసిల్ల ప్రజలంతా గులాబీ జెండా వైపే ఉన్నారని స్పష్టం చేశారు.సిరిసిల్ల మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్‌యస్ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త, ప్రతి వార్డు ఇంచార్జి ఇంటింటి ప్రచారం చేస్తూ ప్రజల మధ్యకు వెళ్లాలని, అభివృద్ధిని వివరించి కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగట్టాలని కేటీఆర్ పిలుపునిచ్చారు.



## తుది శ్వాస వరకు ప్రజా సమస్యలపై పోరాడటమే కామ్రేడ్ కాసాని అయిలయ్యకి ఇచ్చే ఘనమైన నివాళులు

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జనవరి 22: సుజాతనగర్ మండలం లక్ష్మీదేవి పల్లి గ్రామంలో సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో కున్సోత్ కిషన్ అధ్యక్షతన వర్ధంతి సభలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కున్సోత్ ధర్మ కామ్రేడ కాసాని ఐలయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘనమైన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరంగల జిల్లా నుండి రెడ్డిపాలెం గ్రామానికి వచ్చి పేదలు పడుతున్న కష్టాలు కన్నీళ్లు చూసి చలించిపోయి రెడ్డిపాలెం గ్రామం నుండి తన ఉద్యమ ప్రస్థానాన్ని మొదలుపెట్టి పాల్వంచ నుంచి పాపకోలు దాకా 20000 మందికి ఇళ్ల స్థలాలు ఇప్పించి ఎన్టీఆర్ చెరువు నిర్మాణంలో సుజాతనగర్ సర్పంచుగా 20 ఏళ్ల పాటు అభివృద్ధికి బాటలు వేసి పేద ప్రజల అందరి సమస్యలు కోసం పోరాడి ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నటువంటి మహానాయకుడు కామ్రేడ్ కాసాని అని సుజాతనగర్ ప్రాంతాన్నిటికీ ఈ ప్రాంత ప్రజలందరికీ తీరని లోటు అని రానున్న కాలంలో ప్రస్తుత పాలకులు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక కార్మిక కర్షక విధానాలకు వ్యతిరేకంగా ప్రజా పోరాటలు నిర్మించడమే కామ్రేడ్ కాసాని అయిలయ్య కి ఇచ్చే ఘనమైన నివాళులు అని ఈ సందర్భంగా కాసాని అయిలయ్య సేవలను కొనియాడారు ఈ వర్ధంతి సభలో సిపిఎం మండల కార్యదర్శి వీర్ల రమేష్ పార్టీ మండల కమిటీ సభ్యులకు కున్సోత్ కిషన్ సిపిఎం సీనియర్ నాయకులు పులి బాణోత్ మోతి తదితరులు నాయకులు పాల్గొన్నారు.



## యానమదల వెంకయ్యారావు మృతి పార్టీకి తీరని లోటు: ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్

కృష్ణా జిల్లా-గన్నవరం: తెలుగుదేశం పార్టీ బలోపేతం కోసం క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా, నాయకుడిగా చివరి శ్వాస వరకు అంకితభావంతో పనిచేసిన యానమదల వెంకయ్యారావు మరణం పార్టీకి తీరని లోటని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. బాపులపాడు మండలం మల్లవల్లి గ్రామంలో గురువారం ఉదయం నిర్వహించిన వెంకయ్యారావు సంస్మరణ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని నివాళులర్పించారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ, పదవుల కోసం కాకుండా పార్టీ సిద్ధాంతాల కోసం పనిచేసిన వెంకయ్యారావు వంటి నాయకులు ఉండటం గర్వకారణమని, మల్లవల్లి గ్రామ అభివృద్ధిలో ఆయన చెరగని ముద్ర వేశారని కొనియాడారు. నిస్వార్థంగా ప్రజలకు సేవ చేసిన ఆయన ఆకస్మిక మరణం బాధాకరమని, వారి కుటుంబానికి పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దాసరి బలవర్ధనరావుతో పాటు వేగిరెడ్డి పాపారావు, దయాల రాజేశ్వరరావు, కాపా శ్రీనివాసరావు, నూతక్కి వేణు, ఆళ్ల గోపాలకృష్ణ, వేములపల్లి శ్రీనివాసరావు, వీరమాచినేని సత్య ప్రసాద్, ముల్పూరి సాయికళ్యాణి తదితర నేతలు పాల్గొని నివాళులర్పించారు. ఈ పర్యటనలో పుట్టా సురేష్, గుండపనేని ఉమప్రసాద్, చింతల వెంకటశివ అప్పారావు పాల్గొన్నారు.

## బాపులపాడు మండలంలో ఎమ్మెల్యే యార్లగడ్డ విస్తృత పర్యటన..

**కార్యకర్తల కుటుంబాలకు పరామర్శ**

అనంతరం బాపులపాడు మండలంలో పలువురు కార్యకర్తల నివాసాలకు వెళ్లిన యార్లగడ్డ, బాధిత కుటుంబాలను పరామర్శించారు. మల్లవల్లి గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు వేముల వేణు తల్లి వేముల రంగమ్మ ఇటీవల మరణించగా, వారి కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే వీరవల్లి గ్రామ మాజీ సర్పంచ్ కృష్ణ ప్రసాద్ మాతృమూర్తి సీతా లక్ష్మి మృతి చెందడంతో వారి నివాసానికి చేరుకుని నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. రంగన్నగూడెం గ్రామంలో యెనిగల్ల శేఖర్ అమ్మమ్మ ఆలపాటి పుష్పావతి మరణవార్త తెలుసుకున్న ఎమ్మెల్యే, ఆమె చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అదే గ్రామానికి చెందిన ఎంపీటీసీ పుసులూరి లక్ష్మీ నారాయణ సోదరుడు కోటేశ్వరరావు అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలిసి, ఆయన ఇంటికి వెళ్లి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. కోటేశ్వరరావు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ, మెరుగైన వైద్యం కోసం అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

## స్థానిక మున్సిపల్ ఎలక్షన్‌లో దివ్యాంగులకు రిజర్వేషన్ కల్పించాలి

**జాయింట్ యాక్షన్ కమిటీ నిర్మల్ జిల్లా**

నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) జనవరి 22: స్థానిక దివ్యాంగుల కార్యాలయం గాజుల్ పెట్ నిర్మల్ లో అత్యవసర సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది సమావేశంలో జిల్లా అధ్యక్షులు సట్టి సాయన్న మాట్లాడుతూ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఉండి పలు సమస్యల పైన పోరాటం చేయడానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు జిల్లాలోని దివ్యాంగులు అందరూ ఎన్నో సమస్యలు దివ్యాంగులకు అంతుదయ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు నూతన పెన్షన్లు 6000 పెన్షన్ పెంపు బ్యాక్లాగ్ పోస్టులు స్థానిక మున్సిపల్ ఎలక్షన్ దివ్యాంగుల రిజర్వేషన్ ఏర్పాటు చేయాలని ఈ యొక్క సమావేశంలో చర్చించడం జరిగినది మరియు జనవరి 26 రిపబ్లిక్ డే సందర్భంగా జిల్లాలోని జెండా ఆవిష్కరణ ఉంటుంది కాబట్టి జిల్లాలోని దివ్యాంగులందరూ పెద్ద ఎత్తున పాల్గొనాలని ఈ యొక్క సమావేశంలో చర్చించడం జరిగినది ఇట్టి సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు కే ప్రవీణ్ కుమార్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెనుగొండ ముత్యం టీ క్రాంత్ కుమార్ కే భగవాన్ సిహెచ్ నరసయ్య డి మధు కుమార్ టీ భూమేష్ ఎస్ సత్యనారాయణ జి వెంకటేష్ చిన్నక్క శాంత సౌమ్య శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.





## ట్రాఫిక్ నియమాలను పాటించడం మనందరి బాధ్యత

**త్రీ టౌన్ పోలీసుల ఏర్పాటు చేసిన ఏరియు-ఏలీవ్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే సాంబశివరావు**

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జనవరి 22: కొత్తగూడెం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రైతు బజార్ వద్ద రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ప్రతిష్టాత్మకంగా పోలీసుల ఆధ్వర్యంలో చేపట్టిన ఎరివ్యూ-ఏలివ్ అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గౌరవ కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పాల్గొన్నారు. కొత్తగూడెం డిఎస్పి రెహమాన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో పట్టణ స్థానికులు,వ్యాపారస్తులు,ప్రముఖులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ట్రాఫిక్ నియమాలను పాటించటం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ప్రత్యేక రోడ్డు ప్రమాదాలకు గురై చాలామంది తమ ప్రాణాలను కోల్పోతున్నారని అన్నారు. రోడ్డు ప్రమాదాలను నివారించడంలో పోలీసు వారు తీసుకునే చర్యలకు ప్రజలందరూ సహకరించాలని అన్నారు.ప్రజల ప్రాణాలను కాపాడటంలో భాగంగానే నిత్యం పోలీసులు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటించే విధంగా విధులు నిర్వర్తిస్తున్నారని పేర్కొన్నారు.హెల్మెట్ ధరించి ప్రయాణించటం వలన ప్రాణాలను కాపాడుకోవచ్చని అన్నారు. ఎరివ్యూ-వేల్యూ అనే కార్యక్రమంతో ప్రతిష్టాత్మకంగా కేవలం రోడ్డు ప్రమాదాలను అరికట్టడం కోసం పోలీసులు శ్రమించడం హర్షనీయమని కొనియాడారు.ప్రజల భద్రత,సంక్షేమం కోసం అహర్నిశలు పనిచేస్తున్న పోలీస్ శాఖకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం టూ టౌన్ సిఐ ప్రతాప్,3టౌన్ సీఐ శివప్రసాద్,లక్ష్మిదేవిపల్లి ఎస్సై రమణారెడ్డి,ట్రాఫిక్ ఎస్సై ప్రవీణ్,ఎస్సై విజయ కుమారి,తదితరులు పాల్గొన్నారు.



## ఎసర్ గార్డెన్‌లో జనసేన సమీక్ష సమావేశం

మెటుపల్లి. వాయిస్ టుడే న్యూస్ ప్రతినిధి : గంగం అజయ్ కుమార్,బాశెట్టి రామ్ ప్రసాద్,గట్టిపెల్లి రాజశేఖర్ ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా మెటుపల్లి పట్టణంలోని ఎస?ర్ గార్డెన్ లో జనసేన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనసేన ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఇంచార్జ్ మచ్చ సుధాకర్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ...జనసేన పార్టీ బలోపేతం చేయడానికి మున్సిపల్ ఎన్నికల్లో సత్తా చాటి చూపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రామారావు ఎం మారుతి,నాగుల జైపాల్, శాంతమ్మ, తరి రాజశేఖర్,మర్రి గంగాధర్,అలల రాజేష్,కే శ్రీకాంత్,బబ్బురి ఆనంద్ డి మనోజ్ తదితర జనసేన నాయకులు పాల్గొన్నారు.

## జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

**ఐద్వా నాయకురాలు తంగెళ్ల నాగమణి పిలుపు**

మాడ్గులపల్లి జనవరి 22 (వాయిస్ టుడే) : ఈ నెల 25 26 27 28 రోజులలో జరుగునున్న జాతీయ మహాసభ విజయవంతం చేయాలని ఐద్వా జిల్లా నాయకురాలు తంగేళ్ల నాగమణి పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలోని ఐద్వా జిల్లాసహాయ కార్యదర్శి పాదురి గోవర్ధన తో కలిసి గోడపత్రిక ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తంగేళ్ల నాగమణి మాట్లాడుతూ మహిళ సమస్యల కోసం ఐద్వా ఆధ్వర్యంలో నిరంతరం పోరాటం చేస్తామని ఈ సందర్భంగా గుర్తు చేశారు.



## రాయితీపై వ్యవసాయ పరికరాల పంపిణీ



ఝరాసంగం జనవరి 22 (వాయిస్ టుడే): ఝరాసంగం మండల కేంద్రమైన రైతు వేదికలో వివిధ గ్రామాల రైతులకు సబ్సిడీపై వ్యవసాయ పరికరాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మాజీ చైర్?పర్సన్ మండల హనుమంతరావు పాటిల్. వ్యవసాయ అధికారి ఎం. వెంకటేశ్వర్. చేతుల మీదుగా పరికరాలను రైతులకు అందజేశారు. సర్కారు అందిస్తున్న వ్యవసాయ యాంత్రికరణ పథకం కింద రోటవేటర్లు, స్ప్రేయర్లు, పవర్ వీడర్లు వంటి పరికరాలు రైతులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా రైతులు సబ్సిడీతో పరికరాలు అందిస్తున్నందుకు సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల , ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామాల సర్పంచ్?లు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.



## సమ్మె నోటీసు ఇచ్చిన సాగర్ ఆస్పత్రి కాంట్రాక్ట్ సిబ్బంది

నాగార్జునసాగర్,జనవరి,22: వాయిస్ టుడే ప్రతినిధి : కార్మిక చట్టాలను కాలరాసే విధంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలని చూస్తున్న నాలుగు కోడ్ల విధానాన్ని వెంటనే విరమించుకోవాలని డిమాండ్లతో ఫిబ్రవరి 12వ తేదీన చేపట్టిన దేశవ్యాప్త సమ్మెలో భాగంగా సిఐటియు జిల్లా నాయకులు ఎస్. కె బషీర్ ఆధ్వర్యంలో గురువారం సాగర్ కమలా నెహ్రూ ఏరియా ఆసుపత్రి కాంట్రాక్టు సిబ్బంది ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ హరికృష్ణకు సమ్మె నోటీసును అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు ఎస్ కె బషీర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మికులకు సంబంధించిన 29 చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు కోడ్లను అమలు చేయటానికి గత సంవత్సరం నవంబర్ 21న ఇచ్చిన నోటిఫికేషన్ ను రద్దు చేయాలని, విద్యుత్ సవరణ చట్టం 2025 ను రద్దు చేసి, ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని డిమాండ్ల తో జాతీయస్థాయిలో దేశవ్యాప్తంగా ఫిబ్రవరి 12వ తేదీన ఒక్కరోజు సమ్మెను నిర్వహిస్తున్నామని తెలిపారు.జాతీయ కార్మిక సంఘాలు,ఫెడరేషన్లు నిర్వహించే ఈ సమ్మె లో కార్మిక,రైతు,వ్యవసాయ కార్మిక సంఘాలన్నీ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నందికొండ మున్సిపాలిటీ భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు గోవిందు రాజు, గుజ్జుల కొండలు నాగార్జునసాగర్ కమలానెహ్రూ ఆసుపత్రి కాంట్రాక్ట్ సిబ్బంది చంద్ర శేఖర్, దేవయ్య, పాపయ్య, సైదులు, శ్యాంప్రసాద్, దుర్గయ్య, నాగమణి, నాగరత్నమ్మ, ఆదిలక్ష్మి, భారతి తదితరులు పాల్గొన్నారు.

# పురపాలక సంఘం ఎన్నికల కోసం బీఆర్‌యస్ పార్టీ తప్పుడు ప్రచారం చేస్తుంది

**జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడంలింగమూర్తి...**

**అభివృద్ధిని చూసి ఓర్వలేక బాకీ కార్డు పేరుతోలేనిపోని మాయమాటలు చెబుతున్నారు...**



హుస్నాబాద్, వాయిస్ టుడే ప్రతినిధి జనవరి 22 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో ఈరోజు రాజరాజేశ్వర ఫంక్షన్ హాల్ లోవిలేకరుల సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడమ్ లింగమూర్తి మాట్లాడుతూ ఈరోజు ఉదయం మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ బాకీ కార్డు పేరుతో ప్రజలను మాయమాటలు చెబుతున్నారని ఈ రెండు సంవత్సరాలలో జరిగిన అభివృద్ధిని చూసి ఓర్వలేక అసూయ పడుతున్నారని వారికి అభివృద్ధి కనబడడం లేదా పది సంవత్సరాలు ఈ ప్రాంతాన్ని పరిపాలించి ఎక్కడ అభివృద్ధి చేశారో చెప్పాలని అడిగారు అంతేకాకుండా బాకీ కార్డు పేరు చెప్పి ప్రజలను మాయమాటలతో నమ్మించి పురపాలక సంఘం ఎన్నికల్లో గెలవాలని చూస్తున్నారని కానీ ప్రజలు అన్నీ గమనిస్తున్నారని పురపాలక సంఘంపై కాంగ్రెస్ జెండా ఎగరబోతుందని తెలియజేశారు. అయితే గత పది సంవత్సరాల కాలంలో కనీసం ఈ ప్రాంతంలో ప్రాజెక్టులు కూడా పూర్తి చేయలేకపోయారని 99% వారి హయాంలోపూర్తయిందని చెబుతున్న గౌరవల్లి ప్రాజెక్టుకు కాలువల నిర్మాణం చేపట్ట లేకపోయారని తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే 430 కోట్లు కేటాయించి గౌరవెల్లి ప్రాజెక్టు పనులను మొదలుపెట్టిందని కాలువల కోసం భూసేకరణ ప్రక్రియ చేపట్టిందని భూ నిర్వాసితులకు పరిహారం అందించేందుకు సిద్ధంగా ఉందని మీ హయాంలో రైతులకు సంకెళ్లు వేసి నడిపించుకుని వెళ్లిన చరిత్ర మీకు ఉందని అంతేకాకుండా రైతులను నష్టపరిహారం ఇవ్వకుండా చాలా ఇబ్బందులకు గురిచేసారని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే గౌరవెల్లి నిర్మాణం పూర్తి చేయడానికి అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తున్నామని ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయడానికి మంత్రి పొన్నం ప్రభాకర్ కృషి చేస్తున్నారని తెలియజేశారు. అంతేకాకుండా సింగిల్ విండో మాజీ చైర్మన్ బొలిశెట్టి శివయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే ప్రజా ప్రభుత్వంలో మహిళలు ఉచితంగా బస్సు ప్రయాణం చేస్తున్నారని టీఆర?స్ ప్రభుత్వంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో అవకతవకలు చేసి పేదవారిని విస్మరించారని అనేకఇబ్బందులకు గురి చేశారని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇచ్చిందని తెలియజేశారు అంతేకాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఉచితంగా 200 యూనిట్ల కరెంటును అందిస్తుందని మహిళలకు బీఆర్‌యస్ ప్రభుత్వం ఇచ్చిన సూరత్ బొంబాయి చీరలను ప్రజలు పొలాల్లో మరియు డోర్లకు కర్టెన్లు గా వేసుకున్నారని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల అభిప్రాయం మేరకు మంచి నాణ్యతతో కూడిన చీరలను అందజేసిందని మహిళలు ఎంతో సంతోషపడుతున్నారని తెలిపారు హుస్నాబాద్ పట్టణం ఒకప్పుడు ఎలా ఉండేదో ఇప్పుడు ఎలా ఉందో నాయకులే సమాధానం చెప్పారని ఎల్లమ్మ చెరువు సుందరీకరణ నాలుగు లైన్ల రోడ్డు పట్టణంలోని వివిధ అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఓర్వలేక ప్రతిపక్ష నాయకులు బురద జల్లుతున్నారని వారి మాటలను పట్టించుకోవద్దని ప్రజలు ఏది మంచి ఏది చెడు అని నిర్ణయం తీసుకొని పురపాలక సంఘం ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేస్తారని తెలియజేశారు ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిత్తారి రవీందర్ మార్కెట్ వైస్ చైర్మన్ బంక చందు మాజీ కౌన్సిలర్లు చిత్తారి పద్మ వల్లపు రాజు భూక్య సరోజన దండి లక్ష్మి కాంగ్రెస్ నాయకులు ఎండి హసన్ పచ్చిమట్ల శ్రీకాంత్ మార్గ అనిల్ గౌడ్ వడ్డేపల్లి వెంకటరమణ చిన్నబోయిన విద్యాసాగర్ గుర్రాల సంజీవరెడ్డి కేశవేణి రమేష్ పున్నాసది బత్తుల రవీందర్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజల సహకారంతోనే ప్లాస్టిక్ నియంత్రణ సాధ్యం

**జాతరను పూర్తిగా 'ప్లాస్టిక్ రహిత' జాతరగా మార్చాలి**
**ప్లాస్టిక్ బాటిళ్లు అడవిలో వేయొద్దు**
**హనుమకొండ అదనపు కలెక్టర్ ఎన్.రవి**
**22 భాషల భారీ బ్యానర్‌తో అవగాహన ర్యాలీ**

హన్మకొండ, (వాయిస్ టుడే) : మేడారం వంటి పవిత్ర ప్రాంతాల్లో ప్రజల సహకారంతోనే ప్లాస్టిక్ నియంత్రణ సాధ్యమవుతుందని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్.రవి పేర్కొన్నారు. మేడారం పరిరక్షణే ధ్యేయంగా సేవ్ మేడారం-క్లీన్ మేడారం-గ్రీన్ మేడారం కోసం గురువారం 22 భాషల భారీ బ్యానర్ తో వినూత్నగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. హన్మకొండ కలెక్టరేట్ ఎదుట ప్రపంచ పర్యావరణ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ అవగాహన ర్యాలీలో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి, సామాజికవేత్తలు ఇ.వి. శ్రీనివాస్ రావు,డాక్టర్ సి.హెచ్ భద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేడారం మహాజాతర పవిత్రతను, అక్కడి అటవీ సంపదను పరిరక్షించడమే లక్ష్యంగా ప్రపంచ పర్యావరణ సంస్థ ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ ఎన్.రవి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం చేపడుతున్న ఈ తరహా వినూత్న కార్యక్రమాలను అభినందనీయమన్నారు. సమ్మక్క-సారలమ్మ జాతరను పూర్తిగా 'ప్లాస్టిక్ రహిత' జాతరగా మార్చాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. భక్తులు అడవిని,అటవీ జీవ వైవిధ్యాన్ని కాపాడాలని,ప్లాస్టిక్ కవర్లు,బాటిళ్లు అడవిలో వదిలివేయకూడదని కోరారు. ఈ సందర్భంగా ప్రపంచ పర్యావరణ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ సి.హెచ్ భద్ర మాట్లాడుతూ 14 ఏళ్లుగా తమ సంస్థ మేడారంలో ప్లాస్టిక్ నియంత్రణ కోసం నిరంత రం పనిచేస్తోందన్నారు. ఈసారి జాతరకు అంతర్జాతీయ గుర్తింపు తీసుకురావాలనే లక్ష్యంతో పర్యావరణానికి హాని చేయని వస్త్రంతో 22 భాషల్లో నినాదాలు రాసిన భారీ బ్యానర్ ను రూపొందించామన్నారు. ఈ కార్యక్ర మంలో కాజీపేట ట్రాఫిక్ ఇన్?స్పెక్టర్ పిట్టల వెంకన్న,ప్రపంచ పర్యావరణ సంస్థ కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్ పటేల్,జాతీయ యువజన కార్యదర్శి సుమేర్,కాంగ్రెస్ నాయకులు ఏనుగుల రాంప్రసాద్,దయా ప్రసాద్,సామాజిక కార్యకర్త చంద్రప్రకాష్,జనగామ జిల్లా అధ్యక్షుడు నీలం యువరాజ్,రోషన్ గైక్వాడ్,తదితరులు పాల్గొన్నారు.



## గ్రీన్ ఉడ్ పాఠశాల నందు విద్యార్థులకు అరైవ్‌బిఅలైవ్ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం

**నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం వల్లే అధిక రోడ్డు ప్రమాదాలు: సూర్యాపేట జిల్లా ఎస్పీ కె.నరసింహ**

హుజూర్ నగర్ జనవరి 22 (వాయిస్ టుడే ప్రతినిధి): అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత మహా ఉద్యమం, జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా హుజూర్ నగర్ పట్టణం లో గల గ్రీన్ ఉడ్ పాఠశాల నందు స్థానిక పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థులకు రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పి , కె నరసింహ ఐపిఎస్ హాజరై విద్యార్థులను ఉద్యేసించి మాట్లాడుతూ.. నేటి బాలలే రేపటి పౌరులు, రోడ్డు భద్రత, రోడ్డు ప్రమాదాల నివారణ, రోడ్డు ప్రమాదాల నివారణ కోసం విద్యార్థులు భాగస్వామ్యం కావాలి, అంబాసిడర్స్ గా ఉండాలి, తల్లిదండ్రులకు, చుట్టుప్రక్కల వారికి రోడ్డు భద్రత గురించి, ప్రయాణ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి విద్యార్థులు తెలియజేయాలి అని కోరారు. రోడ్డు ప్రమాదాల నివారణ, రోడ్డు ప్రమాద మరణాల నివారణ ప్రతిఒక్కరి లక్ష్యం కావాలి, ప్రస్తుత సమాజంలో దేశరక్షణలో కంటే రోడ్డు ప్రమాదాల బారినపడి మృత్యువాత పడేవారు ఎక్కువగా ఉన్నారు. దేశంలో సంవత్సరానికి 5 లక్షలకు పైగా రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయి వీటిల్లో 1.5 లక్షల పైగా పౌరులు మరణిస్తున్నారు, 4 లక్షల వరకు క్షతగాత్రులు అవుతున్నారు, మన తెలంగాణా రాష్ట్రంలో సంవత్సరానికి సగటున 7 వేల మందికి పైగా పౌరులు ఈ రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తున్నారని అన్నారు. ఈ ప్రమాదాలను నివారించడం, ప్రతి ఒక్కరూ సురక్షితంగా గమ్యం చేరడం లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర పోలీస్ శాఖ, రాష్ట్ర డిజిపి అరైవ్ అలైవ్ అనే రోడ్డు భద్రత మహా ఉద్యమం కార్యక్రమం ప్రారంభించడం జరిగినది అన్నారు. ప్రతి సంవత్సరం జనవరి నెలలో ప్రభుత్వం ఆధ్వర్యంలో జాతీయ రోడ్డు భద్రత మసోత్సవాలు నిర్వహించడం జరుగుతుంది, ఈ కార్యక్రమం ద్వారా పోలీసు శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత పట్ల ప్రజలకు, విద్యార్థులకు, వాహనదారులకు విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నాం అన్నారు. వాన దారుల నిర్లక్ష్యం వల్లనే అధిక ప్రమాదాలు సంభవిస్తున్నవి అని తెలిపారు. ప్రయాణ సమయంలో ముందస్తు జాగ్రత్తలు పాటించడం ద్వారా ప్రమాదాలను అరికట్టవచ్చని సూచించారు. ప్రయాణ సమయంలో ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమ నిబంధనలు పాటించాలి అని విజ్ఞప్తి చేశారు. ద్విచక్ర వాహనంపై ప్రయాణించేవారు హెల్మెట్ తప్పక ధరించాలి, కారు, పెద్ద వాహనాల్లో ప్రయాణించేవారు సీట్ బెల్ట్ తప్పనిసరిగా పెట్టుకోవాలి, మద్యం తాగి వాహనాలు నడపవద్దు, రోడ్లపై ఎక్కడపడితే అక్కడ వాహనాలు నిలపవద్దు, తప్పుడు మార్గంలో వాహనాలు నడపవద్దు, వాహనాలకు అన్ని అనుమతి పత్రాలు కలిగి ఉండాలి లైసెన్స్ కలిగి ఉండాలి అని కోరారు. తల్లిదండ్రులు పిల్లల కు వాహనాలు ఇవ్వవద్దు అని కోరారు. రోడ్డు ప్రమాదాల నివారణలో బాధ్యతగా ఉంటాం, రోడ్డు భద్రత నియమ నిభందనలు పాటిస్తూ సురక్షిత డ్రైవింగ్ చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. పోలీస్ కళాబృందం వారు పాటలతో రోడ్డు భద్రత గురించి వివరించారు. పోలీస్ సేవలో వేగం పారదర్శకత పెంచడంలో భాగంగా రాష్ట్ర డిజిపి గారు బాధితుల ఇంటివద్దనే పోలీస్, ఇంటి నుండే ఎఫ్ ఐ ఆర్ అనే ప్రణాళికను తీసుకొచ్చారని దీనిలో భాగంగా జిల్లా పోలీస్ శాఖ పటిష్టంగా పని చేస్తుందని అన్నారు.



## కొత్త ఇళ్ల యజమాను లను మోసం చేసిన ఇద్దరి అరెస్ట్, రిమాండ్ కు తరలింపు

**రూ.14 వేల నగదు, మొబైల్ ఫోన్లు, ద్విచక్ర వాహనం సీజ్..**

కోనరావుపేట్, జనవరి 22 (వాయిస్ టుడే) : రాజన్న సిరిసిల్ల జిల్లాలో కొత్త ఇళ్లు నిర్మించుకుంటున్న వారిని లక్ష్యంగా చేసుకుని ఇటుకలు, బేస్‌మెంట్ రాయి సరఫరా పేరుతో మోసాలకు పాల్పడు తున్న ఇద్దరు నిందితులను కోనరావు పేట పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా కోనరావుపేట పోలీస్ స్టేషన్లో ఏఎస్పీ రుత్విక్ సాయి మీడియా సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. చల్లూరు గ్రామం, వీణవంక మండలం, కరీంనగర్ జిల్లా కు చెందిన శివరాత్రి సదయ్య (60), తండ్రి ఎల్లయ్య, మరియు తురకల మద్దికుంట గ్రామం, పెద్దపల్లి మండలం కు చెందిన గాదాసు రాజయ్య (50), తండ్రి రాజయ్య ఇద్దరూ కలిసి చుట్టుపక్కల మండలాల్లో తిరుగుతూ మోసాలకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. నిందితులు కొత్త ఇళ్ల నిర్మాణం జరుగు తున్న ప్రాంతాలను గమనించి, గ్రామస్తు ల ద్వారా ఇంటి యజమాని, మేస్త్రి వివరాలు సేకరించేవారు. అనంతరం పలానా మేస్త్రి పంపించాడని, ఇటుకలు వచ్చాయని, ఊరి బయట ట్రాక్టర్లు ఉన్నాయని నమ్మబలికి ముందస్తుగా డబ్బులు తీసుకుని, ట్రాక్టర్లను ఊర్లోకి తీసుకువస్తామని చెప్పి అక్కడి నుంచి పరారయ్యేవారు. ఈ విధంగా కోనరావు పేట, చందుర్తి, కథలాపూర్ మండలాల్లో మొత్తం ఐదుగురిని మోసం చేసి నగదు వసూలు చేసినట్లు విచారణ లో వెల్లడైంది. చందుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ జి. వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో ముందస్తు సమాచారం మేరకు నిజామాబాద్ కమాన్ వద్ద కోనరావుపేట ఎస్సై కె. ప్రశాంత్ రెడ్డి తమ సిబ్బంది కె. విశాల్ రాజు, బి. నాగరాజులతో కలిసి నిందితులను పట్టుకున్నారు. వారి వద్ద నుంచి రూ.14,000 నగదు, నేరానికి ఉపయోగించిన రెండు నోకియా మొబైల్ ఫోన్లు ఒక ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసు చేదనలో చురుకుగా పనిచేసిన ఎస్సై మరియు సిబ్బందిని అధికారులు ప్రత్యేకంగా అభినందించి రివార్డు అందజేశారు. ఈ సందర్భంగా ఏఎస్పీ రుత్విక్ సాయి ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ, గుర్తుతెలియని వ్యక్తులు సరఫరాల పేరుతో డబ్బులు డిమాండ్ చేస్తే నమ్మి మోసపోవద్దని, వెంటనే సమీప పోలీస్ స్టేషన్?కు సమాచారం అందించాలని కోరారు.



## హనుమకొండ నుండి మేడారానికి హెలికాప్టర్ ప్రయాణం

**ఈనెల 23 వరకు బుకింగ్ చేస్తే**
**రూ.30వేల 999, 24 తేదీ నుంచి రూ.35వేల 999 చార్జీ**

**హెలికాప్టర్ సేవలను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

హనుమకొండ (వాయిస్ టుడే) : మేడారం దర్శనానికి వెళ్లే భక్తుల కోసం పర్యాటకశాఖ ఆధ్వర్యంలో హెలికాప్టర్ ప్రయాణసేవలు అందుబాటులోకి తీసుకు వచ్చినట్లు హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. గురువారం హనుమకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో పర్యాటకశాఖ ఆధ్వర్యంలో మేడారం భక్తుల కోసం ఏర్పాటుచేసిన హెలికాప్టర్ సేవలను జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ నెల 23వ తేదీ వరకు హెలికాప్టర్ బుక్ చేసే మేడారం భక్తుల కోసం హనుమకొండ ఆర్ట్స్ కళాశాల నుండి మేడారానికి, తిరిగి హనుమకొండకు ఒక్కరికి 30వేల 999రూపాయల చార్జ్ అని, 24వ తేదీ నుండి 35వేల 999రూపాయలు చార్జ్ చేస్తారని అన్నారు. మేడారం జాతరను ఆకాశం నుంచి 6-7 నిమిషాలు వీక్షించడానికి ఒకరికి 4వేల 800రూపాయలు ఉంటుందని.. హెలికాప్టర్ సేవలను ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. బుకింగ్ వివరాల కోసం ఫోన్ నెంబర్లు 9676320139, 8530004309, 7660939509, వెబ్‌సైట్ www.helitaxii.com సంప్రదించాలని జిల్లా పర్యాటక శాఖ అధికారి శివాజీ తెలిపారు.

# రోగులను నయం చేసిన చేతులే ఇప్పుడు నగరాలను నయం చేయబోతున్నాయి

### తెలంగాణ మున్సిపల్ రాజకీయాల్లో వైద్యులు-మహిళల కొత్త తరంగం



హైదరాబాద్ / కరీంనగర్ (వాయిస్ టుడే ప్రతినిధి ) : తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ రాజకీయాలు నిశ్శబ్దంగా కానీ లోతైన మార్పు దిశగా సాగుతున్నాయి. రానున్న కార్పొరేషన్, మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో, సంప్రదాయ రాజకీయ నేపథ్యాలకంటే ప్రజాసేవలో అనుభవం ఉన్న, వృత్తిపరమైన అర్హతలు కలిగిన నాయకుల వైపు ప్రజలు స్పష్టంగా మొగ్గు చూపుతున్నారు. ఈ పరిణామంలో భాగంగా వైద్యులు---ముఖ్యంగా మహిళా వైద్యులు---స్థానిక పాలనలోకి అడుగుపెట్టడం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.

ఈ కొత్త రాజకీయ ప్రవాహానికి ప్రతీకగా నిలుస్తున్నారు డా. సాయి కృష్ణ ప్రియ. కరీంనగర్?కు చెందిన ఈ యువ వైద్యురాలి రాజకీయ ప్రవేశం కేవలం వ్యక్తిగత నిర్ణయం మాత్రమే కాదని, తెలంగాణలోని వైద్య వర్గాల్లో పుట్టుకొస్తున్న ఒక సామూహిక ఆలోచనకు ఇది ప్రతిబింబమని రాజకీయ విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు. ప్రజల నమ్మకాన్ని సంపాదించిన వృత్తి నుంచి ప్రజల పాలనలో భాగస్వాములుగా మారాలన్న ఆలోచన ఈ మార్పుకు మూలంగా మారిందని వారు చెబుతున్నారు.

వైద్యులు పాలనలోకి రావడాన్ని డాక్టర్ వర్గం ఒక చారిత్రాత్మక మలుపు గా అభివర్ణిస్తోంది. తాగునీటి సమస్యలు, పారిశుధ్య లోపాలు, చెత్త నిర్వహణ వైఫల్యాలు, దోమల ద్వారా వ్యాపించే వ్యాధులు, తల్లి--శిశు ఆరోగ్య సమస్యలు, అత్యవసర వైద్య సేవల కొరత---ఇవన్నీ ఆసుపత్రుల్లో రోజూ ఎదురయ్యే వాస్తవాలేనని వైద్యులు స్పష్టం చేస్తున్నారు. అయితే ఈ సమస్యల మూలాలు ఆసుపత్రుల్లో కాకుండా నగర పాలన వ్యవస్థల్లోనే దాగి ఉన్నాయన్న అవగాహన పెరుగుతుండటమే ఈ రాజకీయ మార్పుకు కారణంగా మారిందని పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.

వైద్యులు పాలనలోకి వస్తే సమస్య వచ్చిన తర్వాత స్పందించడమే కాకుండా, ముందస్తు నివారణ (Preventive Governance) కు ప్రాధాన్యం ఇచ్చే విధానాలు అమలులోకి వస్తాయని ప్రజలు ఆశిస్తున్నారు. ఆరోగ్యకరమైన నగరాల నిర్మాణం, శుభ్రమైన పరిసరాలు, ప్రాథమిక వైద్య సేవల బలోపేతం వంటి అంశాలు మున్సిపల్ అజెండాలో కీలకంగా మారనున్నాయని విశ్లేషకులు అంటున్నారు. ఈ పరిణామానికి మరింత బలం చేకూరుస్తున్నది లిమహిళా వైద్యుల నాయకత్వంలి. మహిళా వైద్యులు సమాజంలో విశేషమైన విశ్వాసాన్ని సంపాదించుకుంటారు. మహిళల భద్రత, గర్భిణీ సంరక్షణ, పిల్లల పోషణ, పారిశుధ్య అవగాహన, సంక్షేమ పథకాల సమర్థ అమలు వంటి అంశాలపై వారి దృష్టి సహజంగానే కేంద్రీకృతమై ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. డా. సాయి కృష్ణ ప్రియ వంటి నాయకులు వృత్తిపరమైన నైపుణ్యంతో పాటు కరుణ, బాధ్యతను కలిపిన కొత్త రాజకీయ తరానికి ప్రతినిధ్యం వహిస్తున్నారని రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి.

తెలంగాణ వ్యాప్తంగా యువత, మహిళలు, వైద్య విద్యార్థుల్లో ఈ పరిణామం కొత్త ఉత్సాహాన్ని నింపుతోంది. "ప్రజాసేవ అంటే రాజకీయాల్లోకి రావడమే" అన్న భావన బలపడుతోందని సామాజిక విశ్లేషకులు అంటున్నారు. ముఖ్యంగా మహిళలకు ఇది ఒక బలమైన ప్రేరణగా మారి, స్థానిక పాలనలో మహిళల పాత్రను మరింత బలోపేతం చేసే అవకాశాలు కనిపిస్తున్నాయని వారు అభిప్రాయపడుతున్నారు.

మొత్తంగా చూస్తే, డా. సాయి కృష్ణ ప్రియ వంటి డాక్టర్-నాయకుల ఎదుగుదల తెలంగాణ ప్రజల ఆకాంక్షలను స్పష్టంగా ప్రతిబింబిస్తోంది- నైతిక రాజకీయాలు, పారదర్శక పాలన, మానవీయ పరిపాలనలి. ఈ ధోరణి కొనసాగితే రాష్ట్రంలోని మున్సిపల్ పాలన స్వరూపమే మారే అవకాశముందని రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇది కేవలం ఒక ఎన్నికల వార్త కాదు; సమాజాన్ని నయం చేయడానికి శిక్షణ పొందిన వారు, ఇప్పుడు నగరాలను కూడా నయం చేయడానికి ముందుకు వస్తున్న ఒక కొత్త పౌర ఉద్యమానికి ఇది నాంది.